ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 16, ఏప్రిల్ 2023 16 పేజీలు





16లో...

## రామనామస్మరణతో మారుమోగిన భద్రాద్రి

-వైభవోపేతంగా భద్రాద్రి శ్రీసీతారాముల కళ్యాణం

### రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 35
సహర్
ఉ॥ 04 : 33



## గోళ్లపాడు ఛానల్ ఆధునీకరణతో త్రీటౌన్‌కు.. మహర్దశ

మంత్రి పువ్వాడ



16 లో..

**రజబ్ అలీ పార్క్, వీధి వ్యాపారుల సముదాయాన్ని ప్రారంభించిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

ఖమ్మం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:

గోళ్లపాడు ఛానల్ ఆధునీకరణతో త్రీటౌన్‌కు మహర్దశ పట్టనుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం ఖమ్మం నగరంలోని 46వ డివిజన్ జూబ్లీపూరలో గోళ్లపాడు ఛానల్‌పై 50 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన మహమ్మద్ రజబ్ అలీ పార్క్, 1.86 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన వీధి వ్యాపారాల సముదాయాన్ని మంత్రి ప్రారంభించారు.





2 లో..

## ఖమ్మంలో.. సిట్ సోదాలు

హైదరాబాద్ నుండి ఖమ్మం వచ్చిన ప్రత్యేక టీమ్
స్థానిక పోలీసులకు సమాచారం లేకుండానే రహస్య విచారణ
రాపర్తినగర్‌లోని లౌకిక్ ఇంట్లో కీలక సమాచారం లభ్యం
నిందితుల కారును సీజ్ చేసిన అధికారులు

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

ఖమ్మం నగరంలో శనివారం సిట్ అధికారుల సోదాలు కలకలం రేపాయి. స్థానిక పోలీసులకు కూడా ఎటువంటి సమాచారం ఇవ్వకుండా సిట్ బృందం గోప్యంగా ఈ విచారణ చేపట్టింది. ఇప్పటికే టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలో నిందితులుగా ఉన్న లౌకిక్, సుస్మిత ఇంట్లో ఈ సోదాలు జరిగాయి. భార్య సుస్మిత కోసం దళారుల నుండి భర్త లౌకిక్ పేపర్‌ను కొనుగోలు చేసినట్లు సిట్ విచారణలో తేలింది. దంపతులు లౌకిక్, సుస్మిత ఇప్పటికే ఈ కేసులో అరెస్టు అవ్వగా విచారణ నిమిత్తం కస్టడీ కోరిన సిట్ వారిని తీసుకొని నేరుగా ఖమ్మం వచ్చినట్లు తెలుస్తోంది. నగరంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల 11-10-777/2 నెంబర్ గల ఇంట్లో సిట్ అధికారులు గోప్యంగా సోదాలు నిర్వహించారు. లీకేజీకి సంబంధించిన వివరాలు ఆ ఇంట్లో

## అనుకున్నంతా.. అయింది

"వార్త" చెప్పిందే నిజమైంది
వాలంటీర్ల వేతనాలు ఈసారీ పాస్ కాలేదు
19 వేల మంది చిరుద్యోగుల గోడు పట్టించుకునేదెవరు




అశ్వారావుపేట/అశ్వారావుపేట టౌన్-ప్రభాతవార్త

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ విద్యావాలంటీర్ల వేతన బకాయిలు పాస్ కాలేదు. నేటికీ "సర్కార్ ఆనుమతి కోసం ఎదురు చూపులంటూ" ట్రెజరీల్లో సాంకేతిక అభ్యంతరాలు వెక్కిరిస్తున్నాయి. ఇదే విషయాన్ని గత నెల చివరిలో "నయవంచన" శీర్షికతో ప్రభాతవార్త ప్రత్యేక కథనాన్ని అందించిన విషయం విదితమే. ఆ వార్త ఇచ్చింది 27.03.2023 తేదీన. అప్పటికి 2022-2023 ఆర్థిక సంవత్సరం ముగియడానికి నాల్గురోజులుంది. అంటే మార్చి 31 అర్ధరాత్రికైనా ఈ బిల్లులకు మోక్షం దొరుకుతుందేమోనని అందరూ ఆశించారు. కానీ జరగలేదు. 2021 మార్చి 31.,2022 మార్చి 31..,2023 మార్చి 31.,ఇలా మూడేళ్ళపాటు ఈ అభాగ్యులను మభ్య పెడుతూనే ఉన్నారు.



2లో...



## రోజుకు 2.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాలి

- అన్ని ఏరియాల జీఎంలతో డైరెక్టర్ల సమావేశం

16లో...



16లో...

## బిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ పొత్తుతో పోటీ చేయడం ఖాయం

-పాలేరు సీటు సిపిఎంకు కేటాయిస్తారని భావిస్తున్నా

-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

## 'అటవీ అధికారి చేతివాటం'పై ఇంటెలిజెన్స్ ఆరా

- వార్త కథనానికి స్పందన
- తీగ లాగితే కదలనున్న డొంక

అటవీ సంపదను కాపాడాల్సిన అధికారులు... అటవిలోని చెట్లు, రాళ్లు... ఇతర వస్తువులు ఏదైనా బయటికి పోకుండా ఉండేలా పరిరక్షించాల్సిన అధికారులు ఇప్పుడు బక్షిస్తున్నారు... కొందరు అటవీ అధికారులు



**లక్ష్మీదేవిపల్లి, ప్రభాతవార్త:** అటవీ సంపదను దర్జాగా దొడ్డిదారిన అమ్ముకుంటున్న అధికారి ఆలీ గుట్టు రట్టు చేస్తూ వార్త పత్రికలో వచ్చిన కథనానికి ఇంటిలిజెన్స్ ఆరా మొదలు పెట్టినట్లు సమాచారం. వార్త పత్రికలో శనివారం ప్రచురితమైన 'అటవీ అధికారి చేతివాటం' అనే కథనానికి స్పందిస్తూ ఇంటిలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. అయితే సదరు అధికారి గతంలో ఇలా ఎన్ని చేసి ఉం టారు.. ఇప్పటి వరకు ఆయన హయాం లో ఏ మేరకు అవినీతి, అక్రమాలు చేశారో అనే కోణాల్లో, స్థానికులు సదరు అధికారి గురించి చేస్తున్న ఆరోపణల్లో ఎంత వరకు వాస్తవాలు ఉన్నాయనే విషయాలను బట్టబయలు కానున్నాయి.

## అనుకున్నంతా అయింది

(మొదటి పేజీ తరువాయి..)

జనవరి-ఫిబ్రవరి-మార్చి., ఈమూడు మాసాలకు సంబంధించిన బకాయి లన్నమాట ఇవి. కోవిడ్ సంక్షోభంలో వీటిని చెల్లించకుండా నిలిపివేశారు. ఇంతకుముందే చెప్పినట్లు రాష్ట్రవ్యాప్తంగా ఈ గౌరవ వేతనాల కోసం 19వేలమంది కళ్ళల్లో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు. పాపం.,వాళ్ళకి వాటితో ఎంత అవసరం ఉంటుందో కదా ? అసలే అంతంతమాత్రం. చాకిరీ మాత్రం రెగ్యులర్ ప్రభుత్వ ఉపాధ్యాయులకు మించి ఉంటుంది. ఇలాంటి వారిని ఇలా ఏడిపించుకు తింటే పాలకులకు మాత్రం ఏపాటి క్షేమకరమో..,ఒక్కసారయినా ఈ కోణంలో సెంటిమెంటల్‌గా నైనా ఎవ్వరూ ఆలోచించట్లేదు. భారీ సివిల్ పనుల పెండింగ్ బిల్లుల చెల్లింపుల్లో ఏమాత్రం ఆలస్యం జరిగినా.,సంబంధిత కాంట్రాక్టర్లయితే ఇలాగే ఊరుకుంటారా ? ప్రభుత్వాన్ని ముక్కుపిండి వసూలు చేయరా ? సర్కార్ కూడా వీరి విషయంలో పెద్దమనసు చేసుకుంటుంది. ఎందుకంటే ఉభయతారక ఆర్థిక లావాదేవీలందులో ఉంటాయి కదా పాపం. ఈ బలహీనులైన విద్యావలంటీర్ల బిల్లులు పాస్ చేస్తే ఇందులో కమీషన్లు రావుకదా మరి. నిజమే..,వీరికి సాయం చేస్తే ఎవరికి ప్రయోజనం కనుక. కాబట్టి పేదవాడు ఎప్పుడూ దురదృష్టవంతుడే. నిజానికి మొన్నటి మార్చి-31 న వీరి సమస్య పరిష్కారమవుతుందని ఆశించారు. మానవుడు ఆశాజీవి కదా. ఫలితం లేదు. ఐతే ఇక్కడో ట్విస్ట్ ఉంది. మార్చి-10 వ తేదీ వరకూ వీరి ఆశలను ట్రెజరీలు అధికారికంగా పొడిగించాయి. అంటే 10 దాకా బిల్లులను హోల్డ్‌లో ఉంచమన్నారు. తిరిగి ఆ గడువు రోజున 15 వతేదీకి ఎక్స్‌టెండ్ చేశారు. ఈ పర్యవసానంతో ఇంకేముంది సర్కార్ ఖజానా చాలా బాధ్యతగా వాయిదాలు వేస్తున్నది కాబట్టి, తమ బాధలను వారు గమనిస్తున్నారని, ఈసారి గౌరవ వేతన బకాయిలు బయటపడతాయనే వారంతా ఎంతో సంబరపడ్డారు. 15 వతేదీ గడిచింది. ఈసారి ఈ తేదీని పొడిగించలేదు. చడీచప్పుడు లేకుండా ట్రెజరీ సమయం పూర్తికాగానే ఆఫీస్‌కి తాళాలు వేసుకుని ఇంచక్కా అధికారులు ఇళ్ళకు వెళ్ళిపోయారు. పరిస్థితి ఏమిటని ఆరా తీస్తే ఇంకేముంది "ఎవైటింగ్ ఫర్ గవర్నమెంట్ అప్రూవల్" నినాదం యదాతథం.

## ఖమ్మంలో సిట్ సోదాలు

(మొదటి పేజీ తరువాయి..)

ఇంకా ఏమైనా దొరుకుతాయా అన్న కోణంలో ఈ సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఆ ఇంట్లో కొన్ని ఆధారాలు లభ్యమైనట్లు కూడా తెలుస్తుండగా, ఈ సోదాల్లో భాగంగా ఇంటి ఆవరణలోని వారు వాడిన కారును సైతం సిట్ అధికారులు సీజ్ చేశారు.

## గోపాల్ పూర్‌లో మహా చండీ యాగం

### హాజరైన మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి

ఎల్కతుర్తి, ప్రభాతవార్త ఏప్రిల్ 15:



మండలంలోని గోపాల్ పూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు శ్రీస్తు శేసులు. బోయినపల్లి రామారావు కుమారుడు బోయినపల్లి శ్రీధర రావు గత 3 రోజులుగా మహా చండీ యాగంను నిర్వహించగా ప్రత్యేక అహ్వానితులుగా వచ్చిన మాజీ మంత్రి ఇనగాల పెద్ది రెడ్డి తో పాటు రెడ్డి వెలుమ జాతీయ అధ్యక్షులు జే రామారావు శనివారం హాజరయ్యారు. గ్రామస్థులు మహా ప్రభాతవార్త చండీ యాగాన్ని తిలకించేదుకు తండోప తండాలుగా వచ్చి తమ భకినతని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూజారులు భక్తులు బోయిని పల్లి రామారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 'అటవీ అధికారి చేతివాటం'పై ఇంటిలిజెన్స్ ఆరా...

(మొదటి పేజీ తరువాయి..)

చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వస్తున్న నేపద్యంలో ఇంటిలిజెన్స్ తమ నిఘాను ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. తాజాగా సదరు అధికారి మెయిన్ రోడ్డుపైన సెటిల్‌మెంట్ చేసినట్లు, రాళ్ల లోడు ట్రాక్టర్ వద్ద నుంచి రూ.10 వేలు తీసుకున్నాడని, అనుమతులు లేకుండా తోలకాలు చేస్తుంటే అడ్డగించకుండా అనుమతులు ఎలా ఇచ్చాడంటూ ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్న నేపద్యంలో సదరు అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. సదరు అధికారి పట్టుకున్న ట్రాక్టర్ రాళ్ల లోడుతో ఉంది. అయితే ఈ విషయం ఉన్నతాధికారులకు తెలియడంతో మరలా ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. అయితే రాళ్లలోడును ఎక్కడో దించి ఖాళీ ట్రాక్టర్‌ను కార్యాలయానికి తరలించడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అంటే తాను లంచం తీసుకొని రాళ్లను పంపించిన తర్వాత ఖాళీ ట్రాక్టర్‌ను కార్యాలయానికి తరలించి ఉంటాడని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**- అక్రమార్కులతో కుమ్మక్కైన అధికారి...**

అసలు అక్రమాలకు గ్రీన్ స్నిగల్ ఇవ్వడమే కాకుండా... ఎవరైనా అక్రమ ఇసుక, మట్టి, రాళ్ల తరలిస్తున్నారని సదరు అటవీ అధికారి సమాచారం ఇస్తే వారి పూర్తి వివరాలు తెలుసుకొని ఆయన రంగంలోకి దిగుతారు. అంటే మనోడు దాన్ని ఆపడానికి కాదండోయ్... దర్జాగా లంచం తీసుకొని గేట్లు ఎత్తి పంపించడానికి వెళ్లాడన్నమాట. ఎందుకంటే ఎవరైతే సమాచారం ఇచ్చారో వారి పేర్లు సదరు అక్రమార్కులకు చెప్పి ... సదరు వ్యక్తులు కంప్లైంట్ ఇచ్చారు... ఈ విషయం బయటికి తెలిస్తే బాగుండదని చెప్పి ఎంతోకొంత డబ్బులు తీసుకొని వెళ్తుంటాడు. అయితే ఈ కోవకు చెందినదే గతంలోజరిగిన అక్రమ రవాణా విషయంలో ఫిర్యాదు చేసిన వ్యక్తిపై సదరు అక్రమార్కులు దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. అధికారులకు ఏదైనా సమాచారం ఇస్తే ఇచ్చిన వారి పేర్లను, వివరాలను గోప్యంగా ఉంచాల్సిన అధికారి బట్టబయలు చేయడం ఎంత వరకు సమంజసం. ఈ సంఘటన తరువాత ఎవరైనా అధికారులకు సమాచారం ఇవ్వాలంటేనే ఇబ్బందులు పడుతున్నారు. ఇలా అవినీతి అక్రమాలను పెంచిపోషిస్తున్న అటవీ అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఓటర్ల జాబితాను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలి

### కలెక్టర్ సిక్తాపట్నాయక్



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ఓటర్ల జాబితా 2022-2023 మధ్య కాలంలో తొలగించిన ఓటర్ల జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ సంబంధిత ఎన్నికల అధికారులకు ఆదేశించారు. శనివారం హనుమకొండ ఐడీఓసిలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటర్ల జాబితాపై అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఈఆర్వో, ఏఈఆర్వోలు సంబంధిత ఎన్నికల సిబ్బందితో ఎన్నికల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ జాబితా మధ్య కాలంలో తొలగించిన ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సూచనల మేరకు తిరిగి మరోసారి క్షేత్ర స్థాయిలో ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, సంబంధిత ఎన్నికల అధికారులు, పరిశీలించి, ఫోటో సిమిలర్ ఎంట్రీస్, షిఫ్టెడ్, డెత్, డబుల్ ఎంట్రీస్ క్షుణ్ణంగా పరిశీలించి, 15 రోజుల్లోగా పూర్తి స్థాయిలో రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. ఎలాంటి ర్యలు లేకుండా తొలగించబడిన ఓటర్ల జాబితాను తిరిగి మరోసారి క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అర్హులైన ఓటర్లను తిరిగి ఫారం 6 ద్వారా దరఖాస్తులను స్వీకరించి, ఓటర్ జాబితాలో నమోదు చేయాలన్నారు. చనిపోయిన ఓటర్లను మరోసారి పరిశీలించి ఫారం-7లో వివరాలు పూర్తి స్థాయిలో రికార్డు చేసి సమర్పించాలని ఆదేశించారు. బదిలీ ఓటర్లగా తొలగించిన వారి జాబితాలో ఒకవేళ వారు ఇక్కడే నివాసం ఉన్నట్లయితే మరోసారి ఫారం 6 ద్వారా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయాలని, ఈ పూర్తి ప్రక్రియ పూర్తి చేయడంలో ఈఆర్వోలు, ఏఈఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీవో వాసుచంద్ర, పరకాల ఆర్డీవో రాము, కలెక్టర్ ఎన్నికల సెక్షన్ సూపరిండెంట్ జ్యోతి, వరలక్ష్మి, అన్ని మండలాల తహసీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రామప్పలో ప్రపంచ వారసత్వ ఉత్సవాలు

### హాజరుకానున్న ప్రముఖులు మంత్రులు కేటీఆర్, శ్రీనివాస్ గౌడ్, దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, సంగీత దర్శకులు శివమణి, చిరంజీవి, బలగం టీం

**ములుగు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :**

ప్రపంచ ప్రసిద్ధి చెంది యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ప్రాంగణంలో ప్రపంచ వారసత్వ దినోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. రామప్ప దేవాలయం గొప్పతనాన్ని ప్రపంచ నలుమూలల వ్యాప్తి చేసేందుకు ప్రపంచ వారసత్వ దినోత్సవం జరుపనున్నారు. ఈ నెల 18న ప్రపంచ వారసత్వ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా అధికార యంత్రాంగం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్‌డి అశోక్ కుమార్‌తో కలిసి ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ విజయవంతం అయ్యేందుకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు హ్యాండ్ క్రాఫ్ట్ స్టాల్స్, వెజిటేరియన్ స్టాల్స్ ఏర్పాటు చేయుట, ఆర్ అండ్ బి అధికారుల ఆధ్వర్యంలో వి.ఐ.పి, వి.వి.ఐ.పిలు, వాహన పార్కింగ్ కోసం వేరు వేరుగా బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. రామప్ప దేవాలయం ప్రాంగణంలో శానిటేషన్, పిచ్చి మొక్కలు తొలగించాలని, శుభ్రత పరిశుభ్రత పాటించాలని, పర్యాటకుల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటుకు జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరుగుతుంది. విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో రామప్ప దేవాలయం దేదీప్యమానంగా వెలుగొందుటకు ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ కాంతులతో అలంకరణ చేయడం, అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయుటకు ముందస్తుగా ప్రణాళికలు రూపొందించుకొని ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స నిమిత్తం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయనున్నారు. అత్యవసర చికిత్స కోసం అంబులెన్స్ అందుబాటులో ఉంచేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా షార్ట్ సర్క్యూట్ అరికట్టేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అందుబాటులో ఫైర్ ఇంజన్ ఉంచేందుకు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకుంటున్నారు.

**ఉత్సవాలకు హాజరుకానున్న ప్రముఖులు**

ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా రామప్ప దేవాలయానికి ఈ నెల 18న ప్రముఖులు హాజరుకానున్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు యువజన సర్వీసుల శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, తెలంగాణ జలవనరుల అభివృద్ధి కమిటీ చైర్మన్ వీరమల్ల ప్రకాశ్ రావు హాజరుకానున్నారు. అలాగే సినీ ప్రముఖ హీరో చిరంజీవి, సంగీత దర్శకులు శివమణి, సింగర్ కార్తీక్, బలగం సినిమా టీం హాజరుకానున్నారు. వారసత్వ దినోత్సవం సందర్భంగా ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.





## స్వాతంత్ర్య సమరయోదురాలు కమలమ్మ మృతి

**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండలం పులిగిల్ల గ్రామంలో స్వాతంత్ర సమర యోదురాలు వెల్దండి కమలమ్మ వయస్సు 87 శనివారం ఉదయం మృతి చెందింది. మృతురాలుకి ఒక కొడుకు ముగ్గురు కుమర్తెలు ఉన్నారు. స్వాతంత్ర్య సమరయోదురాలు మృతి పట్ల గ్రామంలోని పలువురు సంతాపం తెలిపారు.

# వలస కూలీలతో వెళ్తున్న బోలేరో బోల్తా

-యువతి మృతి ... పలువురికి తీవ్రగాయాలు-అధిక సంఖ్యలో కూలీలను ఎక్కించడంతోనే ప్రమాదం







దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి చర్ల మండలానికి మిరపకోతకు వలస కూలీలతో వెళ్తున్న టీఎస్28టీ7864 నెంబర్ గల బొలోరో ట్రాలీ వాహనం అదుపు తప్పి పల్టీ కొట్టడంతో ఒక యువతి మృతిచెందింది. పలువురు కూలీలకు తీవ్ర గాయాలైన సంఘటన దుమ్ముగూడెం మండలంలో శనివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. దుమ్ముగూడెం మండల సరిహద్దు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న అమ్మపేట పరిసర గ్రామాలకు చెందిన సుమారు 60 మంది కూలీలు మిరపకోతలకు బొలోరో వాహనంపై చర్ల మండలానికి బయలుదేరారు. ఈ క్రమంలో దుమ్ముగూడెం మండలం చిన్నబండిరేవు గ్రామ శివారులో బొలోరో వాహనం టైరు పంచర్ అవ్వడంతో వాహనం అదుపు తప్పి చర్ల - భద్రాచలం ప్రధాన రహదారిపై బోల్తా కొట్టింది. దీంతో బొలోరో వాహనంపై పైన ఉన్న వలస కూలీలు చెల్లాచెదురుగా కింద పడిపోయారు. అందులో సుమారు 25 మందికి గాయాలు అవ్వగా ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను దుమ్ముగూడెం పీహెచ్‌సీకి తరలించి ప్రాథమిక చికిత్సల అనంతరం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలైన ఇద్దరిలో తునికా వాణి (18) అనే యువతి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందింది. క్షతగాత్రులు ఆర్తనాధాలతో భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. అధిక సంఖ్యలో బొలోరో వాహనంపై వలస కూలీలను ఎక్కించడం వల్ల ఈ ప్రమాదం సంభవించినట్లు స్థానికులు అంటున్నారు. జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ దాడులు

చర్ల ప్రభాతవార్త:

నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం చర్ల మండలంలోని పలు ప్రాంతాలలో దాడులు నిర్వహించారు. మేజర్ పంచాయతీ పరిధిలోని కందిపాడు, అటవీ ప్రాంతంలో రహస్యంగా నాటుసారా తయారు చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేయగా అక్కడ పెద్ద ఎత్తున సారాకి తయారీకి ఉపయోగించి బెల్లం ఊటను స్వాదీనం చేసుకొని ధ్వంసం చేసారు. సూమారు రెండువేల లీటర్లను ఉంటుందని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ సర్వేశ్వరరావు, సిఐ అశోక్‌లు తెలిపారు. ఈ సంయుక్త దాడుల్లో ఎక్సైజ్ ఎస్.ఐ అనిల్, సివిల్ ఎస్ఐ వెంకటప్పయ్య, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ కరీం బాలు, సుధీర్, హరీస్, వెంకటేష్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.



# అమ్మకాల మోడీని సాగనంపాల్సిందే

## ప్రజా చైతన్యమే లక్ష్యంగా సీపీఐ కార్యాచరణ: భాగం, పోటు

కామేపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:

అమ్మకాల మోడీని అధికారం నుంచి సాగనంపాలని లేకుంటే దేశ భవిష్యత్తే ప్రశ్నార్థకమౌతుందని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు,జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. జిల్లా సమితి చేపట్టిన ప్రజాపోరు యాత్ర మండలంలో శనివారం రాత్రి నిర్వహించారు. యాత్రకు కామేపల్లి, ఊట్కూరు, తాళ్ళగూడెం,కొత్తలింగాల, ముచ్చర్ల తదితర గ్రామాల్లో పార్టీ శ్రేణులతో పాటు ప్రజల నుండి ఘన స్వాగతం లభించింది. .ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడం ద్వారా ఉద్యోగ, ఉపాధి రంగంలో ఉద్యోగ, ఉపాధి రంగాలు ఉండే అవకాశమే లేదన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థ మోడీ పాలనతో చిన్నాభిన్నమైందని తెలిపారు.ఆర్థిక అంతరాలు పెరిగి సంపన్నులు మరింత సంపన్నులుగా మారుతున్నారని,పెరుగుతున్న ఆర్థిక అంతరాలు భవిష్యత్తులో వర్గ పోరాటాలకు దారి తీస్తాయని తెలిపారు.ఇక మతపరమైన విషయాలను రాజకీయాల్లోకి తీసుకువచ్చి లబ్దిపొందేందుకు ప్రయత్నిస్తుందన్నారు.బీజేపిని గద్దె దించడమే లక్ష్యంగా వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులు ఐక్యతకు సీపీఐ కృషి చేస్తుందన్నారు.అంబేద్కర్ రాజ్యాంగాన్ని అంగీకరించేందుకు ససేమిరా అన్న ఆర్ఎస్ఎస్ జన సంఘ్ మూలాలు కలిగిన బీజేపి ఇప్పుడు రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ ఏనాడు జాతీయ జెండాను గౌరవించలేదని బీజేపీ గతంలో అధికారంలో ఉన్నప్పుడు కూడా రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నం చేసిందని, అప్పుడు మెజార్టీ లేకపోవడంతో ఉపసంహరించుకుందని, రెండవ దపా గెలిచిన తర్వాత ఇప్పుడు రాజ్యాంగ వ్యవస్థకు తూట్లు పొడుస్తుందని ఆరోపించారు.దేశంలోని బీజేపీ పాలన వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసిన తర్వాతే కమ్యూనిస్టు పార్టీ బీజేపీ హఠావో దేశ్ బచావో అనే నినాదంతో ప్రజలను చైతన్యపరిచేందుకు పూనుకుందన్నారు.ప్రజలను కార్యోన్ముఖులను చేసేందుకు నెల రోజుల పాటు దేశ వ్యాప్తంగా ఈ యాత్రను చేపడుతున్నామన్నారు.తెలంగాణ ప్రభుత్వం సైతం పోడు భూములు, రుణమాఫీ విషయాలలో నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తుందని ప్రభుత్వ లెక్కల ప్రకారమే సుమారు 4లక్షల మంది పోడు రైతులకు చెందిన 11.50లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీని ఏకకాలంలో అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ మౌలానా, జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రా బాబు, కొండవర్తి గోవిందరావు, ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్,పుచ్చకాయలవెంకటేశ్వర్లు, కన్నమాల వెంకటేశ్వర్లు, తిరుపయ్య, రజిత, ప్రసాద్, పుచ్చకాయల శ్రీను, వెంకటకృష్ణ, బండి శ్రీను, సత్యనారాయణ, ప్రభాకర్, కృష్ణయాదవ్ పాల్గొన్నారు. ఈ యాత్రకు బీఆర్ఎస్,సిపిఎం శ్రేణులు కూడా సంఘీభావం తెలిపారు.





## నేరాలు-దారుణాలు

### ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు మృతి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:



ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు మృతిచెందిన సంఘటన శనివారం రూరల్ మండలం పొన్నేకల్ స్టేజీ వద్ద చోటుచేసుకుంది. మృతిచెందిన వారిలో నాగేశ్వరరావు కుమారుడు చెప్పిన వివరాల ప్రకారం.. ముదిగొండ మండలానికి చెందిన చల్లా నాగేశ్వరరావు (62), నేలకొండపల్లికి చెందిన మరో వ్యక్తి కలిసి మొక్కజొన్న కొనుగోలు చేయడానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రూరల్ మండలం పొన్నెకల్ స్టేజీ సమీపానికి చేరుకోగానే ఖమ్మంవైపు వెళ్తున్న కొత్తగూడెం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టగా ఇద్దరు క్రిందపడిపోగా తీవ్రగాయాలపాలై మరణించారన్నారు. తమకు తెలిసిన వ్యక్తి సమాచారం అందించడంతో వెళ్లిచూడగా ఇద్దరు అచేతనంగా పడి ఉన్నారని, వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్‌కి తరలించామని అన్నారు. డ్రైవర్ అతివేగం వల్లనే ప్రమాదం చోటుచేసుకుని తన తండ్రితో పాటు మరోవ్యక్తి మరణించాడని పేర్కొన్నారు. ఘటనపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

### నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

మహబూబాబాద్, ఏప్రిల్15, ప్రభాతవార్త

నిరుద్యోగ యువతియువకులకు ఐటిడిఏ ఏటూరునాగారం ఆధ్వర్యంలో జిల్లాలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రాజెక్టు అధికారి అంకిత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా యూత్ ట్రైనింగ్‌సెంటర్‌లో 19సంవత్సరాల నుండి 28సంవత్సరాల మధ్య వయసుగల జిల్లా గిరిజన నిరుద్యోగులకు 60రోజుల పాటు హోటల్ మేనేజ్‌మెంట్, సోలార్ టెక్నీషియన్, జీఎస్టి ఎగ్జిక్యూటివ్ కోర్సుల యందు ఉచిత శిక్షణ, వసతి కల్పించడం జరుగుతుందన్నారు. హోటల్‌మేనేజ్‌మెంట్, సోలార్ టెక్నీషియన్ కోర్సులకు పదవ తరగతి ఆపైన విద్యార్హత కలిగిన వారు అర్హులని, జీఎస్టి కోర్సుకు ఇంటర్మీడియెట్ ఆపైన చదువుకున్న వారు అర్హులని తెలిపారు. శిక్షణ అనంతరం వివిధ ప్రముఖ ప్రైవేట్ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 25లోపు పాత కలెక్టర్ కార్యాలయం యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు సంప్రదించాలని, పూర్తి వివరాలకు 9490341911, 8790853504 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

### హరిసింగ్ జన్మదిన వేడుకలు

గార్ల, ఏప్రిల్15 ప్రభాతవార్త:

ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బాణోత్ హరిసింగ్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం ఎంపిపి మూడ్ శివాజీచౌహాన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, రైతుబంధు మండల అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు శీలంశెట్టి రమేష్, మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, నాయకులతో కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మదిన కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రిలోని రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణి చేశారు.

### మహిళపై కత్తితో దాడి

మధిర,ఏప్రిల్15ప్రభాతవార్త



పాత కక్షల నేపథ్యంలో ఓవివాహిత మహిళపై వ్యక్తి కత్తితో దాడిచేసి గాయపరిచిన సంఘటన శనివారం పట్టణంలోని ఎస్సీ కాలనీలో చోటుచేసుకుంది. బాధితురాలు బి.మాధవి తెలిపిన వివరాల మేరకు ఇదే కాలనీకి చెందిన చిమ్మసర్తి మల్లి అనే వ్యక్తి దాడిచేసినట్లు తెలిపింది. తమ కుటుంబంపై కొంతకాలంగా అనవసరంగా జోక్యం చేసుకుంటూ వివాదాలను సృష్టిస్తూ తమ పట్ల సదరు వ్యక్తి అనుచితంగా వ్యవహరిస్తున్నాడని, తాము ఇంట్లో లేని సమయాల్లో బయట ఆరవేసిన బట్టలపై కారం చల్లడం వంటి చర్యలకు పాల్పడుతూ, తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా వ్యవహరిస్తున్నాడని ఆవేదన వ్యక్తంచేసింది. శనివారం ఉదయం సదరు వ్యక్తి తనపై దాడిచేసి గాయపరిచాడని, ఈదాడిని స్థానికులు అడ్డుకుని తనను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని పేర్కొంది. పాతకక్షలతోనే ఇలా దాడికి దిగారని తెలిపింది.వైద్యులు ఆమెకు చికిత్స అందిస్తున్నారు. అయితే బాదితురాలు పోలీసులకు ఫిర్యాదుచేయలేదని తెలిసింది.

## సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి :ఎస్ఐ

*మధిర,ఏప్రిల్14ప్రభాతవార్త*

విద్యార్థులు, యువత ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని విజ్ఞానం కోసం సద్వినియోగం చేసుకోవాలని మధిర పట్టణ ఎస్ఐ సోమసతీష్‌కుమార్ కోరారు. శుక్రవారం పట్టణంలోని శ్రీనిధికాన్సెప్ట్ స్కూల్‌లో పాఠశాల అధినేత బట్టాఅంబన్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎస్ఐ పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడుతూ సెల్‌ఫోన్‌ల వినియోగంలో బాగంగా ఉపయోగిస్తున్న ఇంటర్‌నెట్ సేవలతో విద్యార్థులు ఆన్‌లైన్ గేమ్స్ ఇతర అంశాలపై దృష్టిపెడుతున్నారని, వీటి ద్వారా సైబర్ నేరస్తులు మనకు తెలియకుండానే ఫోన్‌ద్వారా లింక్ అయిన బ్యాంక్ ఖాతాలనుండి నగదును చోరీచేస్తున్న సంఘటనలు అనేకమన్నారు. విద్యార్థులు,యువత సాంకేతికను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఉన్నత స్థితికి ఎదగాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు యత్నించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు వెంకట్‌గౌడ్ ఇఫ్తార్ విందు

*ఇల్లెందు, ప్రభాతవార్త :*

ఇల్లెందు మాజీ మున్సిపల్ ఛైర్మన్ మడత రమ, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్‌లు ఇల్లెందు పట్టణ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లోని అయితా పంక్షన్‌హాల్‌లో ఇఫ్తార్ విందును ఘనంగా ఏర్పాటు చేశారు. పట్టణ, మండలానికి చెందిన పలువురు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యల వచ్చి విందును ఆరగించారు. ఈ సందర్భంగా వెంకట్‌గౌడ్‌ను ముస్లిం పెద్దలు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఏటా రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇప్తార్ విందు ఇవ్వడం ఆనవాయితీ వస్తుందని దానిలో భాగంగా ఇఫ్తార్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మంచిర్యాల సత్యాగ్రహ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

*కామేపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా పాల్గొన్న మంచిర్యాల సత్యాగ్రహ సభకు కామేపల్లి జడ్పీటీసీ సభ్యులు,ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్,ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ శంకర్‌నాయక్,కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, దారావత్ సంత్య, భూక్యా హరి, బానోత్ చిన్న, ఆలోత్ మోహన్, మాలోత్ ప్రేమ్, వీరబాబు తదితరులు శుక్రవారం తరలివెళ్లా రు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పట్ల మోడీ సర్కార్ అనుసరిస్తున్న స్వార్థపూరిత రాజకీయాలను నిరశిస్తూ ప్రదర్శనను గ్రామాల్లో నిర్వహించిన అనంతరం పార్టీ జెండాలు,బ్యానర్లను చేతబూని సభకు వారు తరలివెళ్లారు.




# సింగరేణి ఓబీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**-మణుగూరు ఏరియా కాంట్రాక్టు కార్మిక సంఘాల జేపీసీ నాయకులు**



*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్15:*
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేస్తున్న ఓబీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఏరియా కాంట్రాక్టు కార్మిక సంఘాల జేపీసీ నాయకులు అన్నారు. శనివారం స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జరిగిన సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేపీసీ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఓబీలో వివిధ విభాగాల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా స్థానికేతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం సరైన పద్ధతి కాదన్నారు. చట్ట ప్రకారం వేతనాలు, సౌకర్యాలు, మెడికల్ బుక్స్, సంక్షేమం, పని భద్రత, రక్షణ తదితర హక్కులు కల్పించకపోవడం బాధాకరం అని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ఎండీ రాసుద్దీన్, విశ్వనాథం, తోట రమేష్, నర్సింహారావు, వెలగపల్లి జాన్, వీరభద్రం, పీ.నవీన్, చందా సంతోష్, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ దుస్తులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్15:*




రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లీం సోదరులకు అందజేసే దుస్తులు శనివారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.నాగరాజు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండలంలోని ముస్లీం మైనార్టీ నాయకులు, ముస్లీం పెద్దలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి జీఎంకు ఘన సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్15:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ సింగరేణి సంస్థ ఎస్సీ ఛీఫ్ లైసన్ ఆఫీసర్‌గా నియమితులైన సందర్భంగా మణుగూరు ఏరియా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రసిడెంట్ మేకల ఈశ్వర్, పీకా శంకర్, అనిల్, వెంకటరత్నం, సంజీవరావు, రాజలింగు, మార్క్, వెంకటేశ్వర్లు, కృష్ణ, శ్రీనివాసరావు, దేవేందర్, రవిబాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సలెంట్ విద్యార్థికి బహుమతి

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్15:*
మణుగూరు ఎక్సలెంట్ స్టార్ హైస్కూల్ విద్యార్థి వినూత్న ప్రయోగం రాష్ట్ర స్థాయిలో బహుమతి సాధించింది. ఇటీవల ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ నందు ఏర్పాటు చేసిన పోటీల్లో మణుగూరు ఎక్సలెంట్ స్టార్ హైస్కూల్ విద్యార్థి రయాన్ ఆటోలైట్ మెకానిజం ఎట్ కల్వర్ట్ అనే నూతన పరిజ్ఞానాన్ని ఆవిష్కరించారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర స్థాయిలో కన్సోలేషన్ బహుమతి లభించినట్లు ఎక్సలెంట్ విద్యాసంస్థల ఛైర్మన్ యూసఫ్ షరీఫ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని రయాన్‌ను ఈ ప్రాజెక్టులో ప్రోత్సాహాన్ని ఇచ్చి గైడ్ చేసిన ఉపాధ్యాయుడు సురేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఖాదర్, డైరెక్టర్ యాకూబ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## సర్ఫేస్ మైనర్, డ్రిల్ సెక్షన్ ప్రైవేటైజేషన్ విరమించుకోవాలి

**-మణుగూరు ఏరియా జీఎంకు ఏఐటీయూసీ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్15:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2లో సర్ఫేస్ మైనర్, డ్రిల్ సెక్షన్ ప్రైవేటైజేషన్ విరమించుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్, బి.వీరస్వామి, ఎంపీ రాంనర్సయ్య, గోపిశెట్టి శివయ్య, కందిమల్ల రామయ్య, ఆవుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఇఫ్తార్ విందు

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్15:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి బొంబాయి కాలనీ మహ్మదీయ మజీద్ నందు సింగరేణి ముస్లీం ఉద్యోగ సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఏరియా జీఎం దుర్గం రామచందర్ హాజరై మాట్లాడారు. మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అన్నారు. ముస్లీం సోదరులకు రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ వి.ప్రభాకర్‌రావు, బ్రాంచి నాయకులు వీరభద్రయ్య, బ్రాంచి కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్‌టీటీఎఫ్ జిల్లా అధ్యక్షులుగా భూక్య శంకర్

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్15:*



టీఎస్‌టీటీఎఫ్ జిల్లా అధ్యక్షులుగా మణుగూరు జడ్పీ కో-ఎడ్యుకేషన్ హైస్కూల్‌కు చెందిన భూక్య శంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఇల్లందులో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లకావత్ శర్మానాయక్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాలోత్ శివనాయక్‌ల సమక్షంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్టు సిబ్బందికి పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్15:*



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కాంట్రాక్టు సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్న పేషంట్ కేర్, శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఎండీ గౌస్ అన్నారు. ఆయన శనివారం ఆసుపత్రిలో సిబ్బందితో మాట్లాడారు. ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్టు సిబ్బందికి నూతన కాంట్రాక్టర్ ద్వారా నాలుగు నెలల జీతం రావాల్సి ఉందని, అదేవిధంగా గత కాంట్రాక్టర్ హయాంలో తొమ్మిది నెలల జీతాలు విడుదల కావాల్సి ఉందన్నారు. కాంట్రాక్టు సిబ్బందికి తక్షణమే వేతనాలు చెల్లించే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, తిరుమలరావు, కేదారి, సంధ్య, జాన్సీ, ప్రణయ్, శ్రీలక్ష్మి, విజయ, నరేష్, తేజస్వీ, సాయిలక్ష్మి, సత్యవతి, రాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ప్రజాపోరు యాత్రకు కాంగ్రెస్ పార్టీ సంఘీభావం

*అశ్వాపురం,ఏప్రిల్15,ప్రభాతవార్త.*



దేశ సమగ్రత,సమైఖ్యత కోసం,ప్రభుత్వాల హామీల అమలుకై,జిల్లా సమగ్రాభివృద్ధి లక్ష్యంగా సీపీఐ పార్టీ చేపట్టిన ప్రజా పోరుయాత్ర శనివారం మధ్యాహ్నం మొండికుంటకు చేరుకుంది.పార్టీశ్రేణులు ఘనస్వాగతం పలుకగా,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ,రాష్ట్రంలో కేసీఆర్ నియంతృత్వ ధోరణిని,ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని,వచ్చే ఎన్నికలలో వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.యాత్రలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా,జిల్లా కార్యవర్గసభ్యులు కమటం వెంకటేశ్వరరావు,మండల కార్యదర్శి అనంతనేని సురేష్,సహాయ కార్యదర్శి దంతాల జగదీష్,ఎఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# 28 నుండి సమ్మెకు సిద్ధమైన జూ.పంచాయతీ కార్యదర్శులు

## -ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలుచేయాలని డిమాండ్- అధికారులకు వినతులతో కూడిన నోటీసులు

మధిర,ఏప్రిల్15ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సమ్మెకు సిద్దమై పోరుబాట పట్టారు. రాష్ట్ర కమిటి పిలుపులో బాగంగా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న కార్యదర్శులు తమ సమస్యలను పరిష్కరించకుంటే ఈనెల 28నుండి సమ్మె చేసేందుకు సిద్దమై ఈనెల 13న సమ్మెనోటీసులను ఇచ్చినట్లు సమాచారం. ఈనేపధ్యంలో శనివారం మధిర మండలంలో విధులు నిర్వహిస్తున్న పంచాయితీ కార్యదర్శులు ఎంపిడివో కుడుములవిజయభాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ కృష్ణసాగరపు రాజేష్‌లకు వేర్వేరుగా సమ్మెనోటీసులతో కూడిన వినతిపత్రాలను అందచేసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నోటిఫికేషన్ నెం.2560/సిపిఆర్,ఆర్ఇ/బి2/2017 తేది 31/8/2018 మేరకు 2019 ఏప్రిల్‌లో విధుల్లో చేరిన తమకు 2022లో ప్రొబేషన్ పూర్తయిందన్నారు. నిబంధనలను సవరిస్తూ ప్రభుత్వం మరోఏడాది పాటు ప్రొబెషన్‌పీరియడ్‌ను పెంచిందని, ఈగడువుతో నాలుగేళ్ళు కూడా పూర్తయినప్పటికీ ప్రభుత్వం తమ పట్ల సానుకూలంగా స్పందించకపోవడం పట్ల ఆవేదనను వ్యక్తంచేసారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధికార్యక్రమాలను ప్రజలకు అందించడంలో తాము బాద్యతాయుతంగా పనిచేస్తున్నామని, ప్రభుత్వం తమ సమస్యలపై స్పందించి న్యాయం చేయాలని కోరారు. ప్రధానంగా తమను వెంటనే రెగ్యూలరైజ్ చేయాలని, నాలుగేళ్ళ ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్‌గా గుర్తించాలని, అవుట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న వారికి జెపిఎస్‌లుగా ప్రమోట్ చేయాలని, మరణించిన జూ.పం.కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాల ద్వారాఆదుకోవాలని, 317జివో వలన నష్టపోయిన కార్యదర్శులకు న్యాయం చేయాలని, పరస్పరబదిలీలు, స్పౌస్ బదిలీలకు అవకాశం కల్పించాలని డిమాండ్‌చేసారు. ప్రభుత్వం తమపట్ల సానుకూలంగా స్పందిస్తుందని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఆశాభావం వ్యక్తంచేసారు.

## గ్రామాభివృద్దిలో అబ్బూరి సేవలు చిరస్మరణీయం

మధిర,ఏప్రిల్15ప్రభాతవార్త



ఆత్కూర్ గ్రామాన్ని అభివృద్ధి పరచడంతో సర్పంచ్‌గా అబ్బూరిరామకృష్ణ నిర్వహించిన కృషి, ప్రజలకు ఆయనతో పాటు వారి కుటుంబం అందిస్తున్న సేవలు చిరస్మరణీయం అభినందనీయమని జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్, సీడ్స్‌కా.చైర్మన్ కొండబాలకోటేశ్వరరావులు పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ సీనియర్ నాయకుడు అబ్బూరిరామకృష్ణ ప్రథమ వర్ధంతి శనివారం ఆత్కూర్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి వారిరువురు ముఖ్యఅతిధులుగా హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అబ్బూరిరామకృష్ణ బాటలో ప్రస్తుత సర్పంచ్‌గా ఆయన సతీమణి సంధ్యారాణి, కుమారులు రామన్,పవన్‌లు గ్రామాభివృద్దిలో, ప్రజాసమస్యల పరిష్కారంలో అనితరకృషిచేస్తున్నారన్నారు. తమ పూర్తి సహాయసహకారాలు తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని ఈసందర్భంగా లింగాల,కొండబాల కుటుంబసభ్యులతో అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంఎంసిచైర్మన్ చిత్తారునాగేశ్వరరావు,బిఆర్ఎస్‌పార్టీ నాయకులు కనుమూరివెంకటేశ్వరరావు,రావూరిశ్రీను, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయపార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండాలి

**- సైబర్‌నేరాల పట్ల అప్రమత్త అవసరం**

మధిర,ఏప్రిల్15ప్రభాతవార్త



యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండడంతో పాటు భవిష్యత్ లక్ష్యాలను సాధించి ఉన్నత స్థితికి ఎదిగే దిశగా ఆలోచనలపై దృష్టి సారించాలని మధిర రూరల్ ఎస్ఐ కె.శ్రీధర్ యువకులను కోరారు. శనివారం ఆయన మండల పరిధిలోని మల్లారం గ్రామంలో గ్రామ సర్పంచ్ మందడపు ఉపేంద్రతో కలిసి గ్రామంలోని యువకులతో మాట్లాడారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని మన ఉన్నతికై సద్వినియోగం చేసుకోవాలన్నారు. బెట్టింగ్‌లకు, ఇతర ఆన్‌లైన్ కార్యకలాపాలకు దూరంగాఉండాలన్నారు. ప్రత్యేకించి పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల యువత తమకు తాము అవగాహన కలిగి ఉండడంతో పాటు గ్రామంలో ప్రతి ఒక్కరిని చైతన్యం చేసే బాద్యతను గుర్తెరగాలన్నారు. గ్రామాలలో అసాంఘీక కార్యకలాపాలను దరిచేరనీయకుండా శాంతిభద్రతలను కాపాడడంతో పాటు అపరిచిత వ్యక్తుల జాడలను గుర్తించినప్పుడు, ప్రజలు పోలీస్ శాఖకు అవసరమైన సమాచారాన్ని అందించి తోడ్పాటునందించాలని కోరారు.

## అసిస్టెంట్ కుటుంబానికి ఆర్ధికసాయం



ఎర్రుపాలెం ప్రభాతవార్త:

రేమిడిచర్ల గ్రామానికి చెందిన ఎర్రూపాలెం సొసైటీలో స్టాఫ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల శుక్రవారం మరణించిన నాగిరెడ్డి నాగేశ్వరరావు తండ్రి సుబ్బారావుకు సహకార సంఘం తరపున రూ.15వేలను, సొసైటీ చైర్మన్ మాల్పురి శ్రీనివాసరావు రూ.10వేలను దహన సంస్కరణల ఖర్చుల నిమిత్తం మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ చేతుల మీదుగా సర్పంచ్ పురుషోత్తమ రాజు, డిసిసిబి ఎర్రుపాలెం బ్యాంక్ మేనేజర్ వీరభద్రం చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కోటేశ్వరరావు, యువజన మండల అధ్యక్షులు కొండెపాటి సాంబశివరావు, నాగిరెడ్డి వెంకయ్య, నాగిరెడ్డి రాంబాబు, ఎంపీటీసీ మెండిగుద్దల అప్పుమ వెంకయ్య, బొర్రా మురళీ మోహన్‌రావు, కొట్టే శీను, సొసైటీ డైరెక్టర్ కడియం శ్రీను, ఎర్రూపాలెం సొసైటీ సీఈఓ ఏసుబాబు, సతీష్, బుడిగిల్లి ప్రకాష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



చింతకాని ప్రభాతవార్త:

మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో ఏపీజీబీవీ బ్యాంకు వద్ద మండల బీజేపీ యువ మోర్చా అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బీజేపీ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ ఏలూరి నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కోండ గోపి మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాల నుండి మండల బిజెపి యువ మోర్చా ఆధ్వర్యంలో చలివేంద్రాలు ప్రజలకు అవసరమైన ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్నామని, ఈ సంవత్సరం ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, నాగులవంచ గ్రామంలో ఏపీజీబీ బ్యాంకు వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరిసర ప్రాంతాలకు చెందిన పలు గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు బ్యాంకు పని నిమిత్తం వ్యవసాయ సహకార బ్యాంక్ కూడా ఇక్కడే ఉండడం వలన వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు దాంతో ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, మండల అధ్యక్షులు ఆలస్యం వరప్రసాద్, మధిర పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, జిల్లా నాయకులు మర్నకట్ల స్వర్ణకర్, మధిర మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు, గరిడేపల్లి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు చిర్ర నాగారజు, యువ మోర్చా ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి, నాగరాజు వేణు, ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్, సిబ్బంది, సహకార వ్యవసాయ బ్యాంకు మేనేజర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్



మధిర,ఏప్రిల్15ప్రభాతవార్త

అగ్నిమాపక వారోత్సవాలను పురష్కరించుకుని మధిర అగ్నిమాపక కేంద్రం అధికారి యర్రగుంటవెంకటేశ్వరరావు నేతృత్వంలో సిబ్బంది శనివారం మాక్‌డ్రిల్‌ను నిర్వహించారు. పట్టణంలోని ఆర్‌వికాంప్లెక్స్ ప్రాంతంలో అగ్నిప్రమాదాలు సంబవించినప్పుడు, గ్యాస్‌లీకుల వలన సంబవించే ప్రమాదాలు, విద్యుత్‌షాక్, అయిల్ లీకేజీల వలన జరిగే ప్రమాదాల నేపధ్యంలో ప్రజలు ఏవిధంగా ప్రమాదాలనుండి తప్పించుకోవచ్చో వివరిస్తూ, ప్రమాదాల నివారణపై అవగాహనను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను చేసి చూపించారు. ఈకార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర యంత్రాంగం బి.రాంబాబు,జి.శ్రీను,బి.భాస్కర్‌రావు, ఎం.సతీష్,కె.రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దెందుకూరు సర్పంచ్ ఇఫ్తార్ విందు



మధిరటౌన్,ఏప్రిల్15ప్రభాతవార్త

మండల పరిధిలోని దెందుకూరు గ్రామ సర్పంచ్ కోటవిజయశాంతి,సొసైటీచైర్మన్ కోటవెంకటకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో శనివారం ఇఫ్తార్‌విందును నిర్వహించారు. రంజాన్ పర్వదిన పవిత్ర ఉపవాసాలను పురష్కరించుకుని సర్పంచ్ స్వగృహం ఆవరణలో సుమారు 200మంది ముస్లింసోదరులకు ఇఫ్తార్‌ను ఇచ్చారు.




## గిరిజన కుటుంబాలకు సోలార్ టార్చ్‌లైట్లు అందజేత

*లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:*



మండలంలోని తోకబందాల పంచాయతీ పరిధిలోని గంగ్రబంధం అనే గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న కుటుంబాలకు మిషన్ ఫర్ ట్రైబ్స్ అనే కార్యక్రమంలో భాగంగా సోలార్ టార్చ్‌లైట్లను, దుస్తులు, స్నాక్స్ అందించారు. గత 25 సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో నివసిస్తున్న కొన్ని కుటుంబాలకు విద్యుత్ లేక చీకటిలో ఆ కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని ఫౌండేషన్ సభ్యులు తెలుసుకొని దాతల సహాయంతో ఆ గ్రామ ప్రజలకు సోలార్ టార్చ్ లైట్లు, దుస్తులు, స్నాక్స్ అందించడం జరిగింది. భవిష్యత్తులో అనేక సహాయం సహకారాలు అందిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేవంత్, ప్రణీత్, భార్గవ్, సందీప్, వినయ్, లేంటిల్, రవితేజ, రామకృష్ణలు పాల్గొన్నారు.

## అప్పుడే బిడ్డను విక్రయించిన తల్లిదండ్రులు

**- తల్లి ఒడికి చేర్చిన ఐసీడీఎస్, పోలీసులు**

*పాల్వంచ క్రైం, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:*

తమకు కలిసిన ఐదో సంతానాన్ని పోషించుకోలేక ఆ తల్లిదండ్రులు అప్పుడే పుట్టిన బిడ్డను అంగట్లో విక్రయించేశారు. ఈ విషయం బయటికి రావడంతో ఐసీడీఎస్, పోలీసులు స్పందించి వెంటనే ఆ బిడ్డను తల్లి ఒడికి చేర్చారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి... జిల్లాలోని ములకలపల్లి అల్లిగూడెం గ్రామినిక చెందిన రమేష్, లక్ష్మీ దంపతులకు 5వ సంతానంగా మగ బిడ్డ పుట్టాడు. పాల్వంచలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో లక్ష్మీకి కాన్పు అయింది. అయితే కాన్పులో పండంటి బిడ్డకు జన్మనివ్వగా మధ్యవర్తుల సాయంతో పాల్వంచకు చెందిన వారికి విక్రయించారు. ఆస్పత్రి ఖర్చులతో పాటు ఎంతోకొంత డబ్బులు ఇస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే ఈ విషయం ఐసీడీఎస్ అధికారులకు తెలిసింది. దీంతో వారు స్పందించి ఆస్పత్రికి వెళ్లి పరిశీలించగా తల్లి లక్ష్మీని ప్రశ్నించారు. తనకేమీ తెలియదు.. తన బిడ్డను ఎవరో తీసుకెళ్లారని చెప్పారు. తన భర్త కూడా అదే సమాధానం ఇవ్వడంతో పోలీసుల సాయంతో అసలు విషయాన్ని రాబట్టారు. బాబును విక్రయించినట్లు గుర్తించి వెనక్కితీసుకొచ్చి తల్లి ఒడికి చేర్చారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయించడం సరికాదని, శిక్షార్హులవుతారని, ఇరువురు దంపతులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఐసీడీఎస్ సీడీపీవో కనకదుర్గ మాట్లాడుతూ... పోషించే స్థోమత లేకపోతే శిశువును తమకు అప్పగించాలని, పోషణ మొత్తం ప్రభుత్వమే చూసుకుంటుందని, శిశుగృహకు అప్పగిస్తామని అన్నారు. దత్తత అనేది అధికారికంగా నిబంధనల మేరకు చేసుకోవాలని సూచించారు.

## అనుమతి లేకుండా ఇసుక, మట్టి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**- లక్ష్మీదేవిపల్లి ఎస్సై ప్రవీణ్**

*లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 15 -ప్రభాతవార్త:*

మండలంలో అనుమతులు లేకుండా ఇసుక, మట్టి, రాయి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని లక్ష్మీదేవిపల్లి ఎస్సై జలకం ప్రవీణ్ హెచ్చరించారు. చాతకొండ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను, హేమచంద్రాపురం నుంచి ఒక ట్రాక్టర్‌ను పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. అనిశెట్టిపల్లి మొర్రేడువాగు నుంచి అక్రమంగా రాత్రి వేళలో ఇసుక రవాణా చేస్తున్నారన్న సమాచారం మేకు ఎస్సై వాగులోకి వెళ్లే దారిని జేసీబీతో కందకాలు తీయించారు. ఈ కందకాలు మూసి మళ్లీ ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే పీడీ యాక్టు నమోదు చేస్తామని అన్నారు.

## అభాగ్యులకు అండగా వసంతక్క

**- జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీలో బాధితురాలికి న్యాయం కోరుతూ ధరఖాస్తు**

*లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 15 -ప్రభాతవార్త:*



గత ఏడాది 2022లో లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని జరిగిన అమానవీయ సంఘటనకు గురైన బాధితురాలి తరపున న్యాయం కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శికి లక్ష్మీదేవిపల్లి జెడ్పీటీసీ మేరెడ్డి వసంతక్క ఫిర్యాదు చేయనైనది. బాధితురాలి కుటుంబ సభ్యులతో కలిసి వారికి మనోధైర్యాన్ని కలిగించి ఫిర్యాదు చేయించారు. ఆదివాసీ మహిళలపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, అమాయక ఆదివాసీ గిరిజనులపై, అత్యాచారాలు, లైంగిక దాడులు జరుగుతున్నాయని, నేటికీ వెలుగులోకి రాని సంఘటనలు ఎన్నో ఉన్నాయని, వచ్చిన వాటిని కొందరు దళారులు అడ్డుపడి న్యాయం జరగకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ గిరిజన మహిళ, వికలాంగురాలిపై జరిగిన సంఘటన బాధాకరమని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధనయత అందరిపై ఉందని గుర్తు చేశారు. వికలాంగురాలైన ఆదివాసీ ఆడబిడ్డకు ప్రభుత్వం తరపున న్యాయం జరగలేదని, అందుకే న్యాయ సేవా కేంద్రంలో ధరఖాస్తు చేయడం జరిగిందని అన్నారు. ఆమె వెంట ఎంపీటీసీ ముక్కెర శిరీష, అశోక్‌నగర్ సర్పంచ్ నరేష్ ఉన్నారు.

## అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించిన గద్దల రమేష్

*పాల్వంచ, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:*



మండలంలోని దంతెలబోర ఎస్సీ కాలనీ పంచాయతీలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ అనీల్, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ కేంద్ర కమిటీ మెంబర్ చాట్ల శ్రీనివాసరావులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ రచన ఫలితమే భారతదేశ రాజ్యాంగం ఈ రోజున బడుగు బలహీన వర్గాల ప్రజలు ధైర్యంగా ఉన్నారంటే అందరితో సమానంగా దేశంలో హక్కుకలిగి ఉన్నారంటే దానికి కారణం అంబేద్కర్ అని అన్నారు. సర్పంచ్ గద్దల రమేష్ మాట్లాడుతూ... రాజ్యాంగ నిర్మాతగా దేశ గమనాన్ని మార్చడంలో అంబేద్కర్ పోషించిన పాత్ర చిరస్మరణీయం అని అన్నారు. ఎంతటి కష్టమైన పనైనా చిత్తశుద్ధితో పట్టుదలతో ప్రయత్నిస్తే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు. కుల వివక్ష ఎదుర్కొన్న ఎక్కడ వెనకడుగు వేయలేదని ఆయన రచనలు ప్రపంచాన్ని ఆలోచింపజేశాయని కొనియాడారు. అదే స్ఫూర్తి ప్రధాత మహాజ్ఞాని అని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కేవీ రావు, అడ్వకేట్ అంబేద్కర్, హైకోర్టు అడ్వకేట్ కాటూరి సంజీవరావు, లైన్ ఇన్‌స్పెక్టర్ జినుగు నాగరాజు, నిమ్మల రాంబాబు, ఉప సర్పంచ్ వెంకట నర్సమ్మ, వార్డు మెంబర్ తాళ్ల శ్రీలత, లక్ష్మీ, ఆశా వర్కర్ సుజాత, వీఎస్ఎన్ మాజీ చైర్మన్ సిద్దెల శ్రీనివాస్, ఆరుద్ర సత్యనారాయణ, తాళ్ల రామారావు, మోత్కూరి శ్రీను, దాసరి వేణు, కొమ్ము మోహన్‌రావు, పూర్ణ, భాస్కర్, బుసిపాక వెంకటేష్, బర్ల బాబు, గద్దల వెంకటయ్య, కారుమంచి పిచ్చయ్య, కందుల వంశీ, జినుగు నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం అన్ని వర్గాలకు స్ఫూర్తిదాయకం



*కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:*

అంబేద్కర్ జీవితం అన్ని వర్గాల వారికి స్ఫూర్తిదాయకం అని మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు అన్నారు. స్థానిక రామాంజనేయకాలనీలో రెండవ రోజు జరిగిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతదేశానికి దిక్సూచి, గొప్ప భారత రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడి జయంతి ఒక్కరోజు కాకుండా ఏడాది మొత్తం జరుపుకోవాలన్నారు. అప్పుడే ఆ మహనీయుడికి మనం ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడ హరినాయక్, ఉజ్జీవ్‌రావు, శ్రీనివాస్, వర్మ, సురేష్, రమేష్, కుమార్‌లు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు కేంద్ర సంక్షేమ పథకాలకు శకునిలా మారిన రాష్ట్ర ప్రభుత్వం

*పాల్వంచ, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన కొత్త పథకం ఐసీపీఎస్ స్కీం మిషన్ వాత్సల్య క్రింద తల్లి కానీ తండ్రి కానీ లేని (మరణించిన, విడాకులు తీసుకున్న) 18 సంవత్సరాల్లోపు పిల్లలకు నెలకు రూ.4 వేలు ఇస్తారని, లబ్దిదారులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తోందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జైస్ భేమాల్ అన్నారు. ఈ స్కీం చివరి తేదీ నిన్నటి అనగా 15.4.2023తో ముగుస్తుండగాఇప్పటి వరకు పథకానికి సంబంధించిన విధివిధానాలకు కానీ అప్లికేషన్ ప్రాసెస్ కానీ ప్రారంభించని రాష్ట్ర ప్రభుత్వం చివరి రోజు కావడంతో లబ్దిదారులు ఎంతో ప్రయత్నించినా అప్లికేషన్ తీసుకునే వారు లేరు. గతంలో కూడా ఆయుష్మాన్ భారత్ పథకానికి అడ్డుపడిన రాష్ట్ర ప్రభుత్వం చివరికి రెండు ఏళ్ల తరువాత ఒప్పుకొని మార్చు 31. 2023 వరకు రాష్ట్రంలో తెల్ల రేషన్‌కార్డు దారులకు అనుమతి ఇచ్చిందని, ఈ పథకానికి కూడా సరిగా ప్రచారం చేయక రాష్ట్రంలో ఇప్పటి వరకు లక్షల సంఖ్యలో లబ్దిదారులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేరసుకోలేక పోయారు. ఇప్పుడు తెలిసి మమ్మల్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని, కేంద్రంపై రాజకీయ కక్ష ఉంటే పార్టీల పరంగా చూసుకోవాలని, కానీ పేదలకు అందే సంక్షేమ పథకాలను అడ్డుకోవడం ఏంటని తెలిపారు.

# సొసైటీ ద్వారా సేకరణకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం: కొత్వాల



**పాల్వంచ, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:** పాల్వంచ మండలంలోని రైతులు పండించిన వరి ధాన్యాన్ని సొసైటీ ద్వారా సేకరణకు6 ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేశామని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాల్వంచలోని సొసైటీ కార్యాలయంలో ధాన్యం కొనుగోలుపై సొసైటీ పాలకవర్గం సభ్యులు, వ్యవసాయ శాఖాధికారులతో, కేంద్రాల ఇంచార్జిలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... ప్రభాత్‌నగర్ (రెడ్డిగూడెం), కారెగట్టు, సోములగూడెం, సంగం, దంతెలబోర, పాల్వంచ పట్టణంలోని గుడిపాడు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. రైతులు ధాన్యాన్ని తమ కల్లాల వద్దనే ఎండబెట్టుకొని తేమ 17 శాతం వచ్చిన తర్వాత వ్యవసాయ శాఖాధికారుల వద్ద నుంచి టోకెన్ తీసుకొని వస్తున్న తర్వాతనే కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకొని వచ్చేటప్పుడు భూమికి సంబంధించిన పత్రాలు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, వ్యవసాయ అధికారులతో సర్టిఫై చేయించుకోవాలనానన్నరు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, వ్యవసాయ శాఖాధికారి శంభోశంకర, ఏఈవోలు సత్యం, భాను, డైరెక్టర్లు బుడగం రాంమోహన్‌రావు, కనగాల నారాయణరావు, సామా జనార్ధన్‌రెడ్డి, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, సొసైటీ సీఈవో జి.లక్ష్మీనారాయణ, సురేందర్‌రెడినడ, సెంటర్ ఇంచార్జి సంపత్‌రెడ్డి, మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.




## సీతారామాలయం హుండీ ఆదాయం లెక్కింపు



**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:** పాల్వంచలోని శాస్త్రీరోడ్‌లో ఉన్న భజన మందిరంలోని సీతారామాలయంలో హుండీ ఆదాయం లెక్కింపు జరిగింది. 22.3.2022 నుంచి సుమారు 13 నెలలకు గాను హుండీ ఆదాయం రూ.1,57,325 వచ్చినట్లు ఆలయ ఈవో రజనీకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ధర్మకర్త, వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, ఆలయ ఇన్‌స్పెక్టర్ బేల్‌సింగ్, పెద్దమ్మతల్లి గుడి జూనియర్ అసిస్టెంట్ నరసింహారావు, భక్తులు వందనపు గౌరీ, బచ్చు విజయ, ఉమ, ఆలయ సిబ్బంది కాశీ, శివ, నర్సమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుక

**ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:**



మండలంలోని ముకుందాపురం గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ముసుగుల మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంబేద్కర్ గొప్పతనాన్ని, రిజర్వేషన్ల ప్రక్రియను పునరుద్ధరించడంలో గొప్ప వ్యక్తిగాను చెప్పకోవచ్చని, భారత రాజ్యాంగంలోని చట్టాలను అమలుపర్చి పద్ధతులను కులాల వారీగా రిజర్వేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పెరుమాళ్ల కృష్ణయ్య, నరాటి వెంకన్న, అనీల్‌రెడ్డి, నారాయణ, బొగ్గారపు వెంకన్న, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశలను, నమ్మకాన్ని కేసీఆర్ వమ్ము చేశాడు

**- ఇక రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**- హాత్ సే హాత్ జోడో యాత్రలో ఎడవల్లి కృష్ణ**



**పాల్వంచ, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:** కేసీఆర్ మోసపూరిత మాటలను నమ్మి తెలంగాణ రాష్ట్రం వస్తే అందరూ బ్రతుకులు మారతాయని ఆశించిన ప్రజల ఆశలను కేసీఆర్ వమ్ము చేశాడని, ఇక రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వమేనని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. మండలంలోని చంద్రాలగూడెం, రేగులగూడెం, మల్లారం, కొత్తూరు, నరసింహాసాగర్‌లో హాత్ సే హాత్ జోడో యాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోడు వ్యవసాయం చేసి జీవించే గిరిజనుల పోడు భూములను లాక్కొని అన్యాయం చేశాడని, కేసీఆర్‌కు తగ్గట్టుగానే ఎమ్మెల్యేలు కూడా దోచుకుంటున్నారని, ముఖ్యంగా పై గ్రామాల్లో అర్హులకు ఇండ్లు లేవని, ఉన్న కొద్ది భూమిలో వ్యవసాయం చేసుకుందాం అనుకుంటే నీటి సౌకర్యాలులేవని, ఈ ప్రాంత గిరిజనలు చిరకాల స్వప్నమైన పీచువాగు నిర్మాణాన్ని స్థానిక ఎమ్మెల్యే గాలికొదిలేశారని అన్నారు. ఎన్నికల సమయంలో తప్ప ఈ గ్రామాలు గుర్తుకు రావని, అమాయక గిరిజనుల జీవితాలతో ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు చెలగాటం ఆడుకుంటున్నారని, గిరిజనులు పోడు భూములకు పట్టాలివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండం వెంకన్నగౌడ్, మనోహర్‌రావు, బత్తుల వెంకటేశ్వరరావు, కట్టా సోమయ్య, గుండా శ్రీనివాసరావు, వజ్జా పద్మ, వజ్జా నరేష్, విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలి

**చండ్రుగొండ, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:** సీపీఎస్ ఉద్యోగులందరికీ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని పోకలగూడెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకుడు ఇస్లావత్ వీరన్న నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీపీఎస్ అనే మహమ్మారిని సాగనంపేందుకు ఉద్యోగ ఉపాధ్యాయుల పోరాటం ఆగదని, మిగతా రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపెఈస్ విధానాన్ని అమలు పరుస్తున్న విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఓపీఎస్ విధానాన్ని అమలు పర్చాలని డిమాండ్ చేశారు. ఓపీఎస్ విధానం పట్ల ప్రభుత్వ ఉద్యోగులందరూ తీవ్రమైన నష్టానికి గురి అవుతున్నారని, అందుకు గాను 16వ తేదీన కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు మహారానయలీ ఉంటుందని, ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరిలాల్, యుగేందర్, వీరన్న, రమేష్, కుమారి,మాలోత్ వెంకటేశ్వర్లు, నరసింహారావు, సూర్యం, స్వామి, రాంబాబులు పాల్గొన్నారు.



## అబుల్‌కలాం ఆజాద్ పాఠ్యాంశాన్ని కొనసాగించాలి



**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:** ఎన్సీ ఈఆర్‌టీకి చెందిన 11వ తరగతి రాజనీతి శాస్త్రంలో స్వాతంత్ర్య సమర యోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు చెందిన ప్రస్తావనలను ఎన్సీ ఈఆర్‌టీ సంస్థ యదావిధిగా కొనసాగించాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చారిత్రాత్మక ప్రస్తావనలు తొలగించడం ముస్లీంల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందన్నారు. ఇదే ఏఎన్సీ ఈఆర్‌టీ 12వ తరగతి పాఠ్యపుస్తకాల నుంచి కింగ్ అండ్ క్రానికల్, ది మొఘల్ కోర్ట్స్ అనే చాప్టర్లను కూడా తొలగించిందని, ఈ మార్పు దేశవ్యాప్తంగా ఎన్సీ ఈఆర్‌టీని అనుసరించే అన్ని స్కూళ్లకు వర్తిసునతందని, ఈ మార్పులన్నీ ఈ విద్యాసంవత్సరం నుంచే అమలు అవుతుందని పేర్కొనడం జరిగిందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సూచనల మేరకు ఇటువంటి మార్పులకు పూనుకుందని, ప్రజలు బీజేపీ ప్రభుత్వానికి త్వరలో బుద్ధి చెప్తారన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి




**కొత్తగూడెం మున్సిపాలిటీ, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:** దేశ సమగ్రత, సమైక్యత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని జిల్లా సమగ్ర అభివృద్ధిని కోరుతూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో సాగుతున్న ప్రజా పోరు యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాస్‌రెడ్డి సీపీఐ శ్రేణులకు, ప్రజా సంఘాలకు పిలుపునిచ్చారు. ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ కొత్తగూడెం మున్సిపాలిటీలోని కూలీలైన్‌తో పాటు వివిధ బస్తీలు, వార్డుల్లో జరిగిన గ్రూప్ సమావేశాల్లో ఆయన పాల్గొని వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, పేద ప్రజలకు కల్పించిన హక్కులను అమలు చేయాలని, అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్‌ఇండ్లు, ఆసరా పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, పట్టాలు, ఇండ్ల నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు, ప్రతీ రోజు మంచినీళ్లు, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని పది లక్షలు రుణాలు, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. పేదలందరికీ 10 లక్షల పేదల బందు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజయ్య, మోత్కూరి శంకర్, గడ్డం ప్రభాకర్, చిలక కృష్ణ, మరాటి మోహన్, మామిడిపల్లి రఘు, బోయిన సత్యనారాయణ, మహంకాళి నారాయణ, కుంట రవీందర్, రమేష్ బాబు, రాములు, అంజయ్య, బల్లం చంద్రమౌళి, గూడెపు కృష్ణ, ఎలగందుల రామకృష్ణ, నజీర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.




## జనచైతన్య యాత్ర ఘనస్వాగతం పలికిన సీపీయం

సారపాక, ప్రభాతవార్త :



సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జయచైతన్య యాత్ర శనివారం బూర్గంపహాడ్ మండలం సారపాకకు చేరుకోగానే బూర్గంపహాడ్ సీపీయం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్‌పాషా, రాష్ట్ర కమిటీ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్‌లను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అమలు పరుస్తుందని, దేశ సంపదను మొత్తం అదానీ, అంబానీలకు దోచిపెడుతుందని, దీంతో కార్మికులు, రైతులు వ్యవసాయ కార్మికులు నష్టపోతున్నారని, కావున అందరూ ఐక్యంగా పోరాడి బిజేపీని గద్దె దించాలని అన్నారు. ఈ యాత్రకు సంఘీభావం తెలిపిన వారిలో సీపీయం నాయకులు ఎస్కె అభిదా, బర్ల తిరుపతయ్య, బోళ్ళ ధర్మ, యార్లింక్షి అప్పారావు, ఆదూరి నరసింహారావు, తేజావత్ కుమార్, చొక్కా లక్ష్మివెంకటమ్మ, సుశీల,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## దేవ రక్షణ కోసం క్రైస్తవులు ప్రార్థనలు చేయాలి

**-షిలోహు మిన్ట్రిసీస్ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ ములక**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



భారత దేశ రక్షణ కోసం, భారతదేశంలో శాంతి, ప్రేమ, సమాధానం కలగడం కోసం క్రైస్తవులు అందరూ ప్రార్ధనలు చేయాలని హైదరాబాద్‌కు చెందిన షిలోహు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ ములక అన్నారు. శనివారం బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలోని సిఎఫ్‌సి చర్చిలో కుకునూరు, బూర్గంపహాడ్, కరకగూడెం, పినపాక, కూనవరం, విఆర్ పురం మండలాలకు చెందిన పాస్టర్ల ప్రత్యేక ప్రార్ధన కూడిక జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ప్రత్యేక గీతాలను ఆలపించారు. అదేవిధంగా పాస్టర్ మోజెస్ ములక, రజని దపంతుల వివాహ దినోత్సవ సందర్భంగా 60 మంది పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు చేసి పాస్టర్ మోజెస్, రజని దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా షిలోహు మినిస్ట్రీస్ టీం రాజీవ్ రత్నాకర్, స్టీవ్ ఏలీయట్‌లు స్వరపరిచిన గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో షిలోహు మినిస్ట్రీస్ బృందం పాస్టర్ జాషువా, పాస్టర్ పెద్దారావు, పాస్టర్ ఐజక్, పాస్టర్ టి.ఎం.కుమార్, తదితర 60 మంది పాస్టర్లు పాల్గొన్నారు.

## పోస్టల్ సేవింగ్స్‌లో మహిళలకు, బాలికలకు పెద్ద పీట

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

మహిళలు, బాలకలు ఆర్థికంగా బలోపేతం చేయడానికి భారత ప్రభుత్వం పోస్ట ఆఫీస్ ద్వారా మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ అనే పథకాన్ని ప్రవేశ పెట్టిందని భద్రాచలం హెడ్ పోస్ట మాస్టర్ బి.వి.రామ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామాన్ 2023-24 బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని, ఈ పథకం 31 మార్చ్ 2025వరకు మాత్రమే అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా రూ.1000 నుండి రూ.2లక్షలు వన్ టైం సేవింగ్ చేసుకోవచ్చని తెలిపారు. 2 సంవత్సరాలలో మెచ్యూర్ అవుతుందని, 2 సంవత్సరాలు తరువాత 7.5 శాతం వడ్డీ కలిపి అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు సమీపంలోని పోస్ట్ ఆఫీస్‌లో సంప్రదించాలని ఆయన కోరారు. మహిళలు, బాలికలు ఈ పథకాన్ని సద్వినియోగం పరుచుకోవాలని ఆయన కోరారు.

# రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండలంలోని మొరంపల్లి బంజరు గ్రామానికి చెందిన బొజ్జ పద్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన బీమా పథకం పాలసీ ఆమె చేయగా నామిని అయిన కొడుకు సాయికి శనివారం లీడ్ బ్యాంకు మేనేజర్ వి.రామిరెడ్డి, ఏపీజీవీబీ మొరంపల్లి బంజర్ బ్రాంచ్ మేనేజర్ ఎన్.రాజులు రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ ఎన్.రాజు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన భీమా పథకం పాలసీ సంవత్సరానికి రూ.436 కట్టిన వారికి ఏ కారణంగా మరణించిన రెండు లక్షల వరకు బీమ వర్తిస్తుందని తెలిపారు. 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలలోపు ఎవరైనా ఈ పాలసీకి అర్హులని తెలిపారు. రూ.2లక్షలు వరకు నామునికి భీమ వస్తుందని అన్నారు. ప్రధామ మంత్రి సురక్ష బీమా యోజక పథకం ప్రతి సంవత్సరానికి రూ.20 పాలసీ కట్టినట్లయితే ప్రమాదం వలన మరణిస్తే రూ.2లక్షల వరకు భీమ వర్తిస్తుందని వివరించారు. ప్రతి సంవత్సరం రూ.1000 కట్టినట్లయితే ఎస్బిఐ జనరల్ వారు 20 లక్షల వరకు ప్రమాద బీమా నామినీకి వస్తుందని, ప్రతి సంవత్సరం రూ.1456 పాలసీ కట్టినట్లయితే రూ.24లక్షల బీమా పాలసి ఎవరైనా పొందవచ్చు అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసిఆర్ మెప్పు కోసమే కమ్యూనిస్టుల ఆరాటం

**-ఎమ్మెల్యే వీరయ్యపై**

**ఆరోపణలు చేస్తే సహించం : కాంగ్రెస్**

భద్రాచలంక్రైం, ప్రభాత వార్త ::



సీఎం కేసిఆర్ మెప్పు కోసం, బీఆర్ఎస్ పార్టీతో పొత్తు కోసమే కమ్యూనిస్టు పార్టీల నాయకులు ఆరాట పడుతున్నారని, పొత్తులో భాగంగానే భద్రాచలం ప్రాంత సమస్యల కోసం ప్రజల కోసం అనునిత్యం పోరాడుతున్న శాసనసభ్యులు పొదెం వీరయ్యపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించమని పీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న తొమ్మిదేళ్ళ కాలంలో భద్రాచలం ప్రాంతాన్ని నిండా ముంచి భద్రాచలం రాముడినే మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రామాలయ అభివృద్ధికి ఇస్తామన్న రూ.100 కోట్లు, వరదల సమయంలో ఇక్కడికి వచ్చి సీఎం కేసిఆర్ స్వయానా ప్రకటించిన రూ.1000 కోట్లు ఇవ్వకుండా భద్రాచల ప్రజానీకాన్ని మోసం చేసిన బీఆర్ఎస్‌తో కమ్యూనిస్టులు పొత్తు పెట్టుకుంటున్నారంటే మీ పార్టీ సిద్ధాంతాలను మీరే తుంగలో తొక్కుకుంటున్నట్టే అని మండిపడ్డారు. అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా నీతి, నిజాయి తీకి మారుపేరుగా తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన భద్రాచలం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి ధైర్యంగా నిలబడిన ప్రజానాయకుడిని విమర్శించడం తగదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాసరెడ్డి, బత్తుల తిరుపతయ్య, సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడాలి ప్రదీప్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమళ్ళ రాము, పాల్గొన్నారు.

# భానుడి భగ భగ!

**ముదురుతున్న ఎండలు..**

**వేడిగాలులతో వడదెబ్బకు**

**గురయ్యే ప్రమాదం**

**జాగ్రత్తలు పాటించాలని**

**సూచిస్తున్న వైద్యులు**

కరకగూడెం,ప్రభాతవార్త:

**"ఎండలు మండతున్నాయి,రోజురోజుకూ ఉష్ణోగ్రతలు తీవ్రరూపం దాల్చుతున్నాయి.దీంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.మే నెలలో మరింత వేడి పెరిగే సూచనలు ఉన్నాయంటూ ఇప్పటికే వాతవరణ శాఖ నుంచి హెచ్చరికలు జారీ చేస్తున్నారు.పెరుగుతున్న ఎండలకు తోడు ఉక్కపోత..వడగాలుల ప్రభావం ఉంటుందంటున్నారు"**

రోజు రోజుకు ఎండలు ముదురుతున్నాయి. వేసవికాలం మంటలు రాజుకుంటున్నాయి. ముందు జాగ్రత్తలు పాటిస్తే వేసవి తాపం, వడదెబ్బ నుండి రక్షణ పొందవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలో శరీరం ఎక్కువ డీ హైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉన్నందున ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచిస్తున్నారు.గ్రామాల్లో ఆరోగ్య, అంగన్‌వాడీ కార్యకర్తల వద్ద వీటిని పొందవచ్చు.

**వడదెబ్బను ఎదుర్కొనేందుకు..**

శరీరం కోల్పోయే నీటిని భర్తీ చేయడానికి తరచూ నీరుతోపాటు కొబ్బరి నీళ్ల,(రాగుల)గంజి అంబలి, వంటివి తీసుకోవాలి.

ఎండలో తిరిగే వారు లేతరంగు, వదులుగా ఉండే కాటన్ దుస్తులు దరించాలి.

ఎండలో వెళ్లేటప్పుడు టోపి, గొడుగులాంటివి ఉపయోగించాలి.

ఎండ వేడిమి నుంచి కళ్ల మండకుండా చలువ అద్దాలు వాడాలి.

వేడి కలిగించే అహారానికి దూరంగ ఉండాలి.సాంబారు,రసం మంచిది.

మసాలాలు నూనెలు, మాంసాహారం తగ్గించాలి.

పచ్చి కూరగాయలు,పండ్లు ఎక్కువగా తీసుకోవాలి.

పానియాల్లో ఐస్ ను వాడకుడదు.

నిమ్మకాయ రసం పిండిన నీటిలో కొంచెం చక్కర,చిటికెడు ఉప్పు కలిపి సేవించాలి.

తలనొప్పి ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

**పొంచి ఉన్న వ్యాధులు**



కలుషిత జలాలు వినియోగం వల్ల డయేరియా, శ్వాస ఇబ్బందులు, వైరల్ జ్వరాలు. చర్మంపై దద్దుర్లు దగ్గు, జలుబు కలరా, హెపటైటిస్, ఏ, సీ, ఈ, టైఫాయిడ్, లాంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉంది.

**జంక్ ఫుడ్‌తో జరభద్రం**

వేసవి తాపానికి ఉపశమనం పొందేందుకు ఐస్‌క్రీమ్ లాంటి జంక్‌ఫుడ్ తీసుకుంటే అనారోగ్యం సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని. వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు వృద్ధులు వాటికి దూరంగా ఉండాలని సలహాలిస్తున్నారు..

**జాగ్రత్తలే రక్ష**

**డా.మధు మండల వైద్యాధికారి కరకగూడెం**

వేసవిలో జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు, గ్రామాల్లో వాటర్ ట్యాంకుల్లో నీరు కలుషితం కాకుండా బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేయింస్తాం చెత్త పడకుండా ఆయా గ్రామాల సర్పంచ్‌లు జాగ్రత్తలు తీసుకోవాలి, మూడు నెలలకు ఒకసారి బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేయాలి.

# ఇఫ్తార్‌లో పాల్గొన్న మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నగరంలోని 23వ డివిజన్ ముస్తఫా నగర్ మజీద్ నందు డివిజన్ కార్పొరేటర్ షేక్. మక్బూల్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరయ్యారు. తొలుత ఉపవాసం ఆచరిస్తున్న ముస్లిం సోదరులకు ఖర్జూరాలు, పండ్లు తినిపించి దీక్షను విరమింప జేశారు. అనంతరం వారితో కలిసి నమాజులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని తానెప్పుడూ కోరుకుంటానని అన్నారు. ఖమ్మం ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఈ పవిత్ర రంజాన్‌మాసంలో అందరూ ఆయురారోగ్యాలతో వుండాలని అల్లాను కోరుకున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్తఫా నగర్ మస్జిద్ కమిటీ సదర్ సాహెబ్ అబ్దుల్ రెహ్మాన్, కమిటీ సభ్యులు ఇబ్రహీం, ఇశాక్, ఇస్మాయెల్, సలీం, సత్తార్, మహమ్మద్ అలీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, అష్రీఫ్, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, పగడాల నాగరాజు, ఇలియాజ్, సోహెల్, తాజుద్దీన్, నర్సింహారావు, జునైద్, ముజ్జు, అజీజ్, శేఖర్, అజ్జు, జానీ తదితరులు పాల్గొన్నారు.



# పినపాక కోటపై ఎర్రజెండా ఎగురవేస్తాం

**-మోడీకి ఇంటి దారి తప్పదు**

**-తప్పులు సరిచేసుకోకుంటే**

**కేసీఆర్‌పై కూడా పోరాటం ఆగదు**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్15:

పినపాక కోటపై ఎర్రజెండా ఎగురుతుందని ప్రజా వ్యతిరేక విధానాలు పాటించే ప్రతి ఒక్కరికి గుణపాఠం తప్పదని, తమ ఓట్లతో గెలిచి తమ ఎర్ర జెండాను ఎద్దేవ చేస్తున్న వారికి రానున్న కాలంలో గట్టి బుద్ధి చెప్పబోతున్నామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. ప్రజా పోరు యాత్రలో భాగంగా శనివారం మణుగూరు చేరుకున్న సీపీఐ బృంధం స్థానిక అంబేద్కర్ సెంటర్ కూడళి వద్ద బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర కార్యదర్శి కూనంనేని మాట్లాడుతూ మోడీ నిరంకుశ విధానాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 26 రాష్ట్రాల్లో ప్రతి వాడా, ప్రతి గ్రామంలో తమ ప్రాతినిధ్యం కొనసాగిస్తున్న సీపీఐ పార్టీకి జాతీయ హోదాను రద్దు చేస్తున్నట్లుగా ప్రకటించడంపై మండిపడ్డారు. ఈ దేశంలో గాని, రాష్ట్రంలో గాని కమ్యూనిస్టుల



అండ లేకుండా, కమ్యూనిస్టుల ఓట్లు లేకుండా గెలిచిన ఏ ఒక్క ప్రజాప్రతినిధినైనా చూపించాలని మోడీ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. అంతర్గత పోరులో కమ్యూనిస్టులు ముక్కలుగా విడిపోవడం వల్లే ఈ దేశంలో బీజేపీ లాంటి నియంత పాలన కొనసాగుతుందన్నారు. సుపరిపాలన పేరుతోటి ప్రభుత్వ రంగ సంస్థలన్ని అమ్ముకుంటూ 90 శాతం దేశ సంపదను 10 శాతం పెద్దలకు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా సాగుతున్న ప్రజాపోరు యాత్ర ప్రజల్లో మంచి ఆధరణ పొందిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ బీజేపీ పాలన వ్యతిరేకిస్తున్న సీఎం కేసీఆర్ పోడు భూముల విషయంలో, సింగరేణి విషయంలో స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. పూటకో పార్టీ మారే ప్రజాప్రతినిధులు కొందరు సీపీఐ ఎక్కడ ఉందని ప్రశ్నిస్తున్నారని, తమ ఓట్లు లేకుండానే గెలిచారా అని ప్రశ్నించారు. కమ్యూనిస్టులు జగన్నాథ రథ చక్రాలాంటి వారని పుట్ట గొడుగుల్లా పుట్టుకొచ్చిన పార్టీలన్ని రథ చక్రాల కింద నలిగి పోవాలని ఆయన తెలిపారు. ఖచ్చితంగా తమకు కాలం కలిసి వస్తుందని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో, నల్గొండ జిల్లాలో తమ ప్రాతినిద్యానికి ఏ మాత్రం ఢోకా ఉండబోదని ఆశాభావం వ్యక్తం చేసిన ఆయన పినపాక కోటపై ఎర్ర జెండా ఎగురుతుందని తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్‌పాషా, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి, రావులపల్లి రాంప్రసాద్, మున్నా లక్ష్మీకుమారి, నెల్లూరి నాగేశ్వరరావు, కొడిశాల రాములు, సాంబశివరావు, సరెడ్డిపుల్లారెడ్డి, సోందె కుటుంబరావు, అక్కి నర్సింహారావు, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చీమలపాడు బాధితులకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

**- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం వల్లనే నలుగురు దుర్మరణం**

**- విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ ఖమ్మం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ**

ఖమ్మం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యుత్సాహంతో బాణాసంచా పేల్చి నలుగురు దుర్మరణం చెందడానికి కారకులైన ఎంపీ, ఎమ్మెల్యే, సంబంధిత నాయకులపై తక్షణమే కేసులు నమోదు చేసి బాధిత కుటుంబాలకు, క్షతగాత్రులకు పరిహారం చెల్లించాలని జనసేన పార్టీ ఖమ్మం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన



మాట్లాడుతూ.. మరణించిన కుటుంబాల వారికి 50 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా, మూడెకరాల భూమి, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఏర్పాటు చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం పేరుతో తమబలం ఎక్కువని నిరూపించుకునేందుకు మద్యం, డబ్బు ప్రలోభాలతో మందిని తరలించి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా, జాగ్రతలు పాటించకుండా అతి ఉత్సాహంతో బాణాసంచా పేల్చి ప్రాణ నష్టానికి కారకులయ్యారని ఆరోపించారు. ప్రమాదం జరిగిన రోజునే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం రాష్ట్ర, జిల్లా నాయకత్వం బాధితులను పరామర్శించి న్యాయం జరిగే వరకు పోరాడుతామని పవన్ కళ్యాణ్‌తో వీడియోకాల్‌తో మాట్లాడించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మంజిల్లా నాయకులు మిరియాల జగన్మోహన్, దేగల రామచంద్రరావు, మేడబోయిన కార్తీక్, యాసంనేని అజయ్ కృష్ణ, కట్టా రామకృష్ణ, తాళ్లూరి డేవిడ్, ఖమ్మం నగర నాయకులు విజయ కుమారి, దేవేందర్, స్రవంత్, శ్రీకాంత్, హరి, రాకేష్, ఉపేందర్, వరప్రసాద్, నాగుల్‌మీరా, సతీష్, నర్సింహారావు, ఆథిక్, బాలకృష్ణ, నవీన్, నాగరాజు, మనోజ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.




# ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో హార్వెస్ట్‌కు బంగారు పతకాలు

ఖమ్మం విద్యావిభాగం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:



2022-23 విద్యాసంవత్సరానికి గాను ఐ.ఇ.ఓ వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో తమ విద్యార్థినీ, విద్యార్థులు నైపుణ్యత ప్రదర్శించి బంగారు పతకాలు సాధించినట్లు హార్వెస్ట్ గ్రూఫ్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత అక్టోబర్ నెలలో ఐ.ఇ.ఓ వారు సంబంధిత పరీక్షను నిర్వహించగా తమ పాఠశాలో చదువుతున్న 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షలో 329 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు వివరించారు. 10వ తరగతి విద్యార్థులైన అమీనా జర్మిన్, లలిత్‌సాయి గుప్తా ప్రథమస్థాయిలో నిలవగా, జి. దుర్గా వెంకట సందీప్, ఎం. అనురాధలు ద్వితీయస్థానం, ఎ. రితిక, ఎ. విశ్వజిత్, పి. స్నిగ్ధలు తృతీయస్థానంలో నిలిచారని పేర్కొన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ పి. రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్. పార్వతీరెడి, ఐఐటీ బ్రాంచ్ ఇంఛార్జ్‌లు, సిబ్బంది తదితరులు అభినందించారు.

# చలివేంద్రంను ప్రారంభించిన ఆర్జేసీ కృష్ణ

ఖమ్మం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:



స్థానిక బైపాస్‌రోడ్ ప్రాంతంలో తారకరామ ఆటోనగర్ కోఆపరేటివ్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటువంటి సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న సొసైటీ వారిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోట రామారావు సొసైటీ అధ్యక్షులు మహంకాళి మల్లిఖార్జున్, ఫోర్ వీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కేసగాని రవి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కన్నం ప్రసన్న, బొల్లేపల్లి విజయ్, ఆయా సంఘాల నాయకులు విజయ్, గంగవరపు శ్రీనివాస్, షేక్. పాషా, కె.ఎస్. రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వీధివ్యాపారుల ప్రాంగణాన్ని పరిశీలించిన మేయర్

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:



నగరంలోని కాల్వొడ్డు ప్రాంతంలో గల వీధివ్యాపారుల ప్రాంగణం మహమ్మద్ రజబ్ అలీ మున్సిపల్ పార్క్‌ను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్జేసీ కృష్ణ, మంత్రి వ్యక్తిగత సహాయకుడు రవికిరణ్‌లు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు కన్నం వైష్ణవి, బి. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రామప్పలో ప్రపంచ వారసత్వ ఉత్సవాలు

### హాజరుకానున్న ప్రముఖులు మంత్రులు కేటీఆర్, శ్రీనివాస్ గౌడ్, దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, సంగీత దర్శకులు శివమణి, చిరంజీవి, బలగం టీం

**ములుగు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :**
ప్రపంచ ప్రసిద్ధి చెంది యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ప్రాంగణంలో ప్రపంచ వారసత్వ దినోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. రామప్ప దేవాలయం గొప్పతనాన్ని ప్రపంచ నలుమూలల వ్యాప్తి చేసేందుకు ప్రపంచ వారసత్వ దినోత్సవం జరుపనున్నారు. ఈ నెల 18న ప్రపంచ వారసత్వ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా అధికార యంత్రాంగం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్‌తో కలిసి ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ విజయవంతం అయ్యేందుకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు హ్యాండ్ క్రాఫ్ట్ స్టాల్స్, వెజిటేరియన్ స్టాల్స్ ఏర్పాటు చేయుట, ఆర్ అండ్ బి అధికారుల ఆధ్వర్యంలో వి.ఐ.పి, వి.వి.ఐ.పిలు, వాహన పార్కింగ్ కోసం వేరు వేరుగా బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. రామప్ప దేవాలయం ప్రాంగణంలో శానిటేషన్, పిచ్చి మొక్కలు తొలగించాలని, శుభ్రత పరిశుభ్రత పాటించాలని, పర్యాటకుల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటుకు జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరుగుతుంది. విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో రామప్ప దేవాలయం దేదీప్యమానంగా వెలుగొందుటకు ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ కాంతులతో అలంకరణ చేయడం, అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయుటకు ముందస్తుగా ప్రణాళికలు రూపొందించుకొని ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స నిమిత్తం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయనున్నారు. అత్యవసర చికిత్స కోసం అంబులెన్స్ అందుబాటులో ఉంచేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా షార్ట్ సర్క్యూట్ అరికట్టేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అందుబాటులో ఫైర్ ఇంజన్ ఉంచేందుకు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకుంటున్నారు.

**ఉత్సవాలకు హాజరుకానున్న ప్రముఖులు**
ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా రామప్ప దేవాలయానికి ఈ నెల 18న ప్రముఖులు హాజరుకానున్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు యువజన సర్వీసుల శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, తెలంగాణ జలవనరుల అభివృద్ధి కమిటీ చైర్మన్ వీరమల్ల ప్రకాశ్ రావు హాజరుకానున్నారు. అలాగే సీని ప్రముఖ హీరో చిరంజీవి, సంగీత దర్శకులు శివమణి, సింగర్ కార్తీక్, బలగం సినిమా టీం హాజరుకానున్నారు. వారసత్వ దినోత్సవం సందర్భంగా ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.





# గోపాల్ పూర్‌లో మహా చండీ యాగం

### హాజరైన మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి



**ఎల్కతుర్తి, ప్రభాతవార్త ఎప్రిల్ 15:**
మండలలోని గోపాల్ పూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు క్రీస్తు శేసులు. బోయినపల్లి రామారావు కుమారుడు బోయినపల్లి శ్రీధర రావు గత 3 రోజులుగా మహా చండీ యాగంను నిర్వహించగా ప్రత్యేక అహ్వానితులుగా వచ్చిన మాజీ మంత్రి ఇనగాల పెద్ది రెడ్డి తో పాటు రెడ్డి వెలుమ జాతీయ అద్యక్షులు జే రామారావు శనివారం హాజరయ్యారు. గ్రామస్థులు మహా ప్రభాతవార్త చండీ యాగాన్ని తిలకించేదుకు తండోప తండాలుగా వచ్చి తమ భకినతని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూజారులు భక్తులు బోయిని పల్లి రామారవు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలి



### కలెక్టర్ సిక్తాపట్నాయక్

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
ఓటర్ల జాబితా 2022-2023 మధ్య కాలంలో తొలగించిన ఓటర్ల జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ సంబంధిత ఎన్నికల అధికారులకు ఆదేశించారు. శనివారం హనుమకొండ ఐడిఓసిలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటర్ల జాబితాపై అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఈఆర్వో, ఏఈఆర్వోలు సంబంధిత ఎన్నికల సిబ్బందితో ఎన్నికల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ జాబితా మధ్య కాలంలో తొలగించిన ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సూచనల మేరకు తిరిగి మరోసారి క్షేత్ర స్థాయిలో ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, సంబంధిత ఎన్నికల అధికారులు, పరిశీలించి, ఫోటో సిమిలర్ ఎంట్రీస్, షిఫ్టెడ్, డెత్, డబుల్ ఎంట్రీస్ క్షుణ్ణంగా పరిశీలించి, 15 రోజుల్లోగా పూర్తి స్థాయిలో రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. ఎలాంటి ర్యలు లేకుండా తొలగించబడిన ఓటర్ల జాబితాను తిరిగి మరోసారి క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అర్హులైన ఓటర్లను తిరిగి ఫారం 6 ద్వారా దరఖాస్తులను స్వీకరించి, ఓటర్ జాబితాలో నమోదు చేయాలన్నారు. చనిపోయిన ఓటర్లను మరోసారి పరిశీలించి ఫారం-7లో వివరాలు పూర్తి స్థాయిలో రికార్డు చేసి సమర్పించాలని ఆదేశించారు. బదిలీ ఓటర్లగా తొలగించిన వారి జాబితాలో ఒకవేళ వారు ఇక్కడే నివాసం ఉన్నట్లయితే మరోసారి ఫారం 6 ద్వారా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయాలని, ఈ పూర్తి ప్రక్రియ పూర్తి చేయడంలో ఈఆర్వోలు, ఏఈఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీవో వాసుచంద్ర, పరకాల ఆర్డీవో రాము, కలెక్టర్ ఎన్నికల సెక్షన్ సూపరిండెంట్ జ్యోతి, వరలక్ష్మి, అన్ని మండలాల తహసీల్దార్‌లు, డిప్యూటి తహశీల్దార్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీశిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

### పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు
### సుమారు 5వేల మందికి అన్నధాన కార్యక్రమం
### హాజరైన ఎఎస్పీ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్

**మంగపేట ఏప్రిల్15, ప్రభాతవార్త**
మంగపేట మండలంలోని కమలాపురంలో గత 12సంవత్సరాల క్రితం భక్తులు నిర్మించిన శ్రీశిరిడీ సాయిబాబా ఆలయం లో 12సంవత్సరాఉల పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలో అడుగిడటంతో వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమటీ వారు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుండే పెద్ద ఎత్తున తరలి వచ్చారు. మంగపేట మండలంలోని అన్ని గ్రామాల నుండి భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం అంతా కిక్కిరిసి పోయింది. అనంతరం మహా అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కమలాపురంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం ప్రక్కనే ఉన్న శ్రీశిరిడీ సాయిబాబా ఆలయంలో 13వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఉదయం కాగడ హారతి, పుణ్యాహావచనం, నవగ్రహ మండపారాధన, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, నవగ్రహ హోమం, లక్ష్మీగణపతి హోమం, మధ్యాహ్నం హారతి కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నధాన కార్యక్రమాన్ని



నిర్వహించారు ఈఅన్నధాన కార్యక్రమంలో సుమారు మండల ప్రజలు 5వేల వరకు వచ్చి ఉంటారని ఆలయ కమిట వారు పేర్కొన్నారు. ఉదయం ఏటూర్‌నాగారం ఎఎస్పీ సిరిశెట్టి సంకీర్త హాజరయ్యారు. ఆయనకు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభంతో, మేళాలతో స్వాగతం పలికారు. అదే విధంగా ములుగు గ్రంధాలయ చైర్మెన్ పోరిక గోవింద్ నాయక్ హాజరై వార్షికోత్సవంలో పాల్గొన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. సాయంత్రం గ్రామంలోని పురవీధుల్లో ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. అనంతరం ఆలయం ఆవరణలో పల్లకి సేవ నిర్వహించారు గ్రామంలోని భక్తులు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో పూజారులు చుండూరు రామ సుబ్బారావు శర్మ, శ్రీభర్తిపూడి ఆంజనేయ శర్మ, శ్రీబెల్లంకొండ ఈశ్వర్‌ఆనంద్ శర్మ, శ్రీమారెళ్ళపూడి సతీష్ ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





# చీమలపాడు ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో తమదే అధికారం ఉందని బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. శనివారం ఇల్లెందు పట్టణంలో ఏర్పాటు చేసిన బీఎస్పి నూతన నియోజకవర్గ కార్యాలయాన్ని ఆయన జిల్లా అధ్యక్షుడు ఇర్పా రవికుమార్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కారణంగా నలుగురు మృతి చెందడం బాధాకరమన్నారు. అండబలం, ఆర్థిక బలం, అధికార బలం ఉన్నాయని బీఆర్ఎస్ ప్రభుత్వం విర్రవీగుతుందని ఆరోపించారు. మరికొద్ది నెలల్లోనే తెలంగాణలో అధికార మార్పిడి ఖచ్చితంగా జరిగి తీసురుతందని జోష్యం చెప్పారు. చీమలపాడు ఘటనలో క్షతగాత్రలకు రూ.50 లక్షల ఆర్థిక సహాయంతో పాటు పూర్తి వైద్య ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని, మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.కోటి పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఘటనకు తొలి ముద్దాయి టీఆర్ఎస్ ప్రభుత్వమని తొమ్మిదేళ్ల పాలనలో పేదలకు న్యాయం చేయలేక, తిరిగి వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే దురుద్దేశ్యంతో దావతులు, సమ్మేళనాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, అమాయక ప్రజలు, పేదలంతా ఆత్మీయ సమ్మేళనాలకు దూరంగా ఉండాలని, అధికార పార్టీ బెధిరింపులు, బుజ్జగింపులకు లొంగి తమ ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దన్నారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలపై హత్యానేరం కింద క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆత్మీయ సమ్మేళనాలను రద్దు చేయాలని, విచ్చలవిడి మద్యం పంపిణీ, అనుమతి లేని బాణాసంచాల ప్రయోగాన్ని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రవికుమార్, బాధవత్ ప్రతాప్, రాయల శ్రీనివాస్, తాచడి సత్యనారాయణ, లతాకుల కాంతారావు, చిప్పలపల్లి శ్రీనివాసరావు, జ్యానసుందరం తదితరులు పాల్గొన్నారు.




## టీఎస్‌టీటీఎఫ్ జిల్లా అధ్యక్షునిగా శంకర్ ఎన్నిక

**ఇల్లెందు, ప్రభాతవార్త :**





టీఎస్‌టీటీఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ నూతన కమిటీని ఇల్లెందులో జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా భూక్య శంకర్, ప్రధాన కార్యదర్శిగా వాంకుడోత్ రమేష్‌బాబు ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్ సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లాకావత్ శర్మనాయక్, గౌరవ అధ్యక్షులు మాలోత్ శివనాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ బానోత్ వీరునాయక్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెం పంచాయతీ వేపలగడ్డతండాకు చెందిన గుగులోతు సక్రియా (65) ఇటీవల అనార్యోగంతో మృతి చెందారు. ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. హరిప్రియ ఫౌండేషన్ ద్వారా మృతుని కుటుబానికి దశదినకర్మలకు క్వింటా బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, పీఏసీఎస్ ఛైర్మన్ మెట్ల కృష్ణ, మండల కోఆప్షన్ సభ్యుడు ఘాజి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, స్థానిక వార్డు సభ్యులు చిట్టిబాబు, రమేష్, కౌసల్య, శాంతి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన బీఆర్ఎస్ శ్రేణులు



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ శ్రేణులు శనివారం మొక్కలు నాటారు. రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ స్ఫూర్తిగా తీసుకొని మొక్కలు నాటామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పరుచూరి వెంకటేశ్వరరావు, ఎస్కే పాషా, కుంట నవాబు, దేరంగుల పోషం, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, ఘాజి, నీలం రాజశేఖర్, యాకూబ్, సుమన్‌లు పాల్గొన్నారు.

## నేడు మోడల్ పరీక్ష

**మహబూబాబాద్, ఏప్రిల్15, ప్రభాతవార్త**
తెలంగాణ స్టేట్ మోడల్ అడ్మిషన్ పరీక్ష నేడు జరుగనుందని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 11సెంటర్‌లలో పరీక్ష నిర్వహించడం జరుగుతుందని దీనికి 1737మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగుతుందని, అలాగే మధ్యాహ్నం 2గంటల నుండి 4గంటల వరకు జరిగే 7వ తరగతి పరీక్షకు 557మంది, 8వ తరగతికి 507మంది, 9వ తరగతికి 318మంది మొత్తం 1455మంది విద్యార్థులు హాజరవుతారని అన్నారు. విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్ష హాలుకు చేరుకోవాలని, పూర్తి వివరాలకు ఏసిజిఈ మందుల శ్రీరాములును చరవాణి ద్వారా సంప్రదించాలని సూచించారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన పొంగులేటి



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
రంజాన్ ఉపవాస దినాలను పురస్కరించుకొని ఇల్లెందు పట్టణంలోని ముస్లిం సోదరులకు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్యలు శనివారం ఇఫ్తార్ విందు



ఇచ్చారు. పట్టణంలోని జేకే కాలనీ సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇరువురు పాల్గొని ఉపవాస దీక్ష విరమించాక ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని భోజనాన్ని భుజించారు. కార్యక్రమంలో పొంగులేటి వర్గీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విమలా రణదీవే స్ఫూర్తితో మహిళలు పోరాడాలి

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఏప్రిల్15, ప్రభాతవార్త**
స్వాతంత్రోద్యమ నాయకు రాలు, ట్రేడ్ యూనియన్ నాయకురాలు విమల రణదీవే పోరాట స్ఫూర్తితో శ్రామిక మహిళలు తమ హక్కుల సాధనకై పోరాడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. శనివారం విమల రణదీవే 108వ జయంతి వారోత్సవాల్లో భాగంగా సిఐటియు కార్యాయలంలో ఆమె చిత్రపటానికి మహిళ జిల్లా కన్వీనర్ మౌనిక, తోట పుష్పలతో కలసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తోట పుష్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. విమల రణదీవే 12ఏళ్ల వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపారన్నారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల వలన మహిళల హక్కులు కాలరాయడంతోపాటు భద్రత లేక దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పురుషులతో సమానంగా స్త్రీలకు వేతనాలు ఇవ్వాలని, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇండ్లులేని వారికి ఇళ్ల స్థలాలు, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. శ్రామిక మహిళలు ఐక్యంగా పోరాటాలు నిర్వహించినప్పుడే విమల రణదీవేకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మెట రాజమౌళి, వెలిశాల సుధాకర్, నీలం కృష్ణవేణి, స్నేహబిందు, కొత్త రజిని, ఝాన్సీ, సరస్వతి, రేణుక, అరుణ, సమత తదితరులు పాల్గొన్నారు.

## కొప్పురాయి పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కె.రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్‌రావులు శనివారం టేకులపల్లి మండలం కొప్పురాయి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. కొప్పురాయి గ్రామంలో ఉపాధ్యాయునిగా పని చేసిన కాలంలో తమ గ్రామానికి చేసిన మేలును మరిచిపోలేక వారి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు దేవవరపు వెంకటేశ్వరరావు తండ్రి స్వర్గీయ దేవవరపు సీతారామయ్య, ఇంద్రావతిల విగ్రహాలను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీతారామయ్య తాను పనిచేసిన పాఠశాలకు, పరిసర గ్రామ ప్రజలకు ఎన్నో విధాలుగా సేవలందించి, వారి జీవన విధానంలో, సామాజిక అభివృద్ధిలో మార్పు తీసుకురావడం ఎంతో గొప్ప విషయమన్నారు. అటువంటి ఉపాధ్యాయులు సమాజంలో చాలా అరుదుగా ఉంటారని, ప్రస్తుత ఉపాధ్యాయ సమాజానికి వారు ఆదర్శమని, వారి సేవలను కొనియాడారు. టేకులపల్లి మండలానికి మొదటిసారిగా వచ్చిన ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్‌రావులు ఉపాధ్యాయ లోకానికి అలుపెరగని సేవలు అందిస్తున్నారని జిల్లా ఉపాధ్యక్షులు టి.రవీందర్, జి.మోతీలాల్, టి.సర్కార్‌లు వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వెంకటేశ్వరరావు, బానోత్ రవి, వివిధ మండలాల బాధ్యులు, ఐటీడీఏ ప్రతినిధులు, కొప్పురాయి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముస్లిం ఉద్యోగులకు రంజాన్ పండుగ అడ్వాన్స్ : జీఎం

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



సింగరేణిలో సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఇల్లెందు ఏరియా జీఎం ఎం.షాలేమురాజు తెలిపారు. శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమంలో భాగంగా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ముస్లిం ఉద్యోగు లకు రంజాన్ పండుగను, వారి కుటుంబ సభ్యు లతో ఘనంగా జరుపుకునేందుకు రూ.25 వేల పండుగ అడ్వాన్స్‌ను ఈనెల 15న వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఉద్యోగులందరూ వారి కుటుంబ సభ్యులతో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని, అలాగే ముస్లిం ఉద్యోగులందరికీ రంజాన్ శుభాకాంక్షలను జీఎం తెలిపారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

*డిండి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త*

డిండి మండల సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం పదిగంటలకు ఎంపిపి డిండి ఎంపిపి మాధవరం సునీతాజనార్దన్‌రావు అధ్యక్షతన జరుగుతుందని డిండి ఎంపిడిఓ గిరిబాబు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని జడ్పీటిసి,ఎంపిటిసిలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు.

## సేవా సమితి చలివేంద్రం ప్రారంభం



*కట్టంగూర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త*

సేవా కార్యక్రమాలే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న శ్రీలక్ష్మీనారాయణస్వామి సేవా సంస్థ మరో ముందడుగు వేసి వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చి చలివేంద్రాన్ని ఏర్పాటుచేసింది. గతంలో కరోనా సమయంలో హైవేపై అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి ఎంతో గుర్తింపును పొందింది. తాజాగా మండల కేంద్రంలో అండర్ పాసింగ్ ఎదురుగా శ్రీలక్ష్మీనారాయణస్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సంత నేపథ్యంలో దాదాపు 50 లీటర్ల మజ్జిగను పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో సేవ సంస్థ సభ్యులు రామడుగు శ్రీనివాస శర్మ, రామడుగు అశ్విన్‌శర్మ,రుద్రాభట్ల జితేందర్‌శర్మ,కోమటి భాస్కర్, బండారు అరుణ్,కాపుగంటి గోపి, కడవేరు మల్లికార్జున్, మీలా వేణు, సురిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు చిరుమర్తి చేయూత



*కట్టంగూర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త*

మండలంలోని మునుకుంట్ల గ్రామానికి చెందిన గంటెకంపు గణేష్, ఊట్కూరి ముత్తయ్య ఇటీవల మృతిచెందగ విషయం తెలుసుకున్న చిరుమర్తి ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్‌కుమార్ మృతుల కుటుంబాలకు చేయూత అందించారు. శనివారం కట్టంగూర్ ఎంపిపి ఉపాధ్యక్షులు గడుసు కోటిరెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇరువురి కుటుంబ సభ్యులను పరామర్శించి చిరుమర్తి ఫౌండేషన్ ద్వారా గణేష్ కుటుంబానికి రూ.10వేలతో పాటు 50కేజీల బియ్యం, ముత్తయ్య కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పున్నంరాజు సత్యనారాయణ, గద్దగూటి అంజనేయులు, కన్నెబోయిన నర్సింహ్మ, ముదుసు వెంకటరాములు, ఊట్కూరి విజయ్ కుమార్, ఖిఊట్కూరి మల్లిఖార్జున్, ఊట్కూరి రాజు, ఊట్కూరి సైదులు, పురుషోత్తం, శ్రీకాంత్, నిమ్మనగోటి శివ తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఆపరేటర్‌ను తొలగించాలి: ఆర్‌డివోకు వినతి

*దేవరకొండ,15 ఏప్రిల్,ప్రభాతవార్త:*

నేరేడుగొమ్ము తహసీల్దార్ కార్యాలయంలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కంప్యూటర్ ఆపరేటర్‌ను విధులనుండి తొలగించాలని బిఆర్ఎస్ యువజన విభాగం నేరేడుగొమ్ము మండల అధ్యక్షులు కుంభం నరేష్ శనివారం దేవరకొండ ఆర్‌డివో కార్యాలయ సిబ్బంది అయూబ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కళ్యాణ లక్ష్మి , షాదీముబారక్ పథకాల విషయంలో తహసీల్దార్ కార్యాలయంలో ఫైలు కదలాలంటే పైసలు ఇవ్వందే ఫైలు కదిలేదిలేదని ఆపరేటర్ పేద ప్రజలను ఇబ్బందిపెడుతున్నారని ఆరోపించారు. లబ్దిదారులనుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నాడని,దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని,ప్రభుత్వ పథకాలలో కూడా అక్రమ వసూలు చేస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న ఆపరేటర్‌ను తక్షణమే విధులనుండి తొలగించాలని,శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బూతరాజు అనిల్,బక్కతట్లరామాంజనేయులు,బొమ్ము రాజు, పాల్గొన్నారు.

## నారంవారిగూడెం విద్యార్థులచే చలివేంద్రం ఏర్పాటు



*అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నారంవారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులచే శనివారం గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు సేవాతత్వం పెంపొందించే విధంగా గ్రామ ప్రజలకు, విద్యార్థులకు ఉపయోగ పడే విధంగా ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని పంచాయతీ సర్పంచ్ వెంకటముత్యం, ఉప సర్పంచ్ తెల్లమేకల నాగేశ్వరరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఓ మంచి ఆలోచనతో చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం ఎం వెంకటేశ్వర్లు, సిహెచ్ అప్పారావు, బి శ్రీనివాస్‌రెడ్డి హరనాథ్‌బాబు, బి రమేష్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన




*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:*

మండలంలోని బచ్చువారిగూడెం గ్రామంలో గల గిరిజన సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ సదస్సులో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి హాజరై మాట్లాడుతూ




విద్యార్థులు చిన్నవయసు నుండే పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. అలా పొదుపును సురక్షితంగా ఉండే పథకాలలో ఎలా భద్రపరచుకోవాలో వివరించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరికి తమ ఓటిపి, ఎటిఎం పిన్‌లు చెప్పకూడదన్నారు. ఒకవేళ ఆన్‌లైన్ మోసానికి గురైతే 1930 నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఇతర భీమా పథకాలపై వివరించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జయ, అధ్యాపకులు, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

## పొంగులేటికు సంఘీభావంగా బిఆర్ఎస్‌కు రాజీనామా

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:*

మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ నుండి చేసిన సస్పెన్షన్‌కి సంఘీభావంగా అశ్వారావుపేట మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. శనివారం జరిగిన మీడియా సమావేశంలో నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జూపల్లి రమేష్ పార్టీకి, పదవికి రాజీనామా చేశారు. అదే విధంగా అశ్వారావుపేట సర్పంచ్ అట్టం రమ్య, ఉప సర్పంచ్ రేమళ్ళ కేదర్‌నాద్, అశ్వారావుపేట-2 ఎంపిటిసి నండ్ర జయభారతి, అచ్యుతాపురం సర్పంచ్ నాగలక్ష్మి, ఆసుపాక సర్పంచ్ కునుసోత్ లింగయ్య, బచ్చువారిగూడెం సర్పంచ్ కుంజా గంగాభవాని, గుర్రాలచెరువు ఉప సర్పంచ్ పమిడి శ్రీనివాస్ తదితరులు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం



*దమ్మపేట, మార్చి 15 ప్రభాతవార్త:*

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. లయన్స్ విద్యానగర్ వైరా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఎంపిపి సోయం ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కంటి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గారపాటి సూర్యనారాయణ, లయన్స్‌క్లబ్ సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జాతర వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి తుమ్మల



*దమ్మపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:*

దమ్మపేట బంజారా కాలనీలో ముత్యాలమ్మ తల్లి జాతర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. 4వ రోజు అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. కాగా మాజీ మంత్రి



తుమ్మల నాగేశ్వరరావు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తుమ్మలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ దారా యుగంధర్ పాల్గొన్నారు.



## శివాలయంలో 60వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు



**కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 15**

కారేపల్లిలో కొలువైన విఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయస్వామి వారి దేవస్థానంలో 60వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. కారేపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో 1963లో ఈ ఆలయాన్ని నిర్మించగా 60 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా భక్త కళాబృందం శివాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు గత 3 రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం వేదపండితులు సీతారామకళ్యాణం, శివపార్వతుల కళ్యాణం,హోమం, రుద్రయాగం నిర్వహించారు కారేపల్లికి చెందిన ఎల్ఐసి ఎజెంటు ఇందుర్తి సురేందర్‌రెడ్డి ఎల్ఐసి తరపున లక్ష రూపాయలు దాతల సహకారంతో మిని ఫంక్షన్ హాల్ నిర్మించగా సహకరించిన దాతలకు కమిటి జ్ఞాపికలను అందజేసింది. అదేవిధంగా భీమవరపు కుటుంబాల ఆధ్వర్యంలో 1500 మందికి అన్నదానం నిర్వహించారు. బీమవరపు పల్లారావు సరస్వతీ దంపతులు రూ. 45వేల విలువైన ఉత్సవ విగ్రహాలను అందజేసారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు-కృష్ణవేణి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో శివాలయం భక్తమండలి సభ్యులు యర్రా నరసింహారావు, సురేందర్ మణియార్, ఇందుర్తి సురేందర్‌రెడ్డి, సూర్యదేవర వెంకటేశ్వర్లు, పిల్లి వెంకటేశ్వర్లు, ముక్కా సీతారాములు, యర్రా చక్రపాణి, సురేష్‌బాబు, శంకర్‌నారాయణ, పురోహితులు గుండు రామచంద్రమూర్తి, చిట్టా ఆంజనేయశర్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు రూ. 25లక్షలు ఇవ్వాలి



**కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 15**

చీమలపాడులో సిలిండర్ పేలిన ఘటనలో మృతి చెందిన కుటుంబసభ్యులు రూ. 25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేసారు. శనివారం చీమలపాడు ఘటనలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిన ఘటన దురదృష్టకరమని నలుగురు ప్రాణాలు కోల్పోవడం బాదాకరమైన విషయం అన్నారు ఈ ఘటనలో మృతి చెందిన వారంతా నిరుపేద కుటుంబాలేనని ప్రభుత్వం పూర్తి సంరక్షణ బాద్యత చేపట్టాలన్నారు మృతుల కుటుంబాలకు గాయపడిన వారికి సిపిఐ అండగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, కారేపల్లి మండల కార్యదర్శి బోళ్ల రామస్వామి, నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**పోడు భూములకు తక్షణమే పట్టాలివ్వాలి**

అమ్మకాల మోడీని అధికారం నుండి సాగనంపాలని, ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూములకు తక్షణమే పట్టాలివ్వాలని కూనంనేని అన్నారు. ఖమ్మం జిల్లా సమితి ఆద్వర్యంలో చేపట్టిన ప్రజా పోరు యాత్ర కారేపల్లి మండలానికి శనివారం వచ్చిన సందర్భంగా చీమలపాడులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్తలను నిర్వీర్యం చేయడం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు ప్రవేటు సంస్థలకు అప్పగిస్తున్నారని అన్నారు. ఆర్థిక అంతరాలు పెరిగి సంపన్నులు మరింత సంపన్నులుగా మారుతున్నారని భవిష్యత్‌లో వర్గ పోరాటాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. బిజెపిని గద్దె దించటమే లక్ష్యంగా వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తుల ఐక్యతకు సిపిఐ కృషి చేస్తుందన్నారు పోడు రైతులకు పట్టాలివ్వడంతోపాటు బుణమాఫీ ఏకకాలంలో జరగాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పోటు ప్రసాద్, మౌలానా, యర్రా బాబు, జితేందర్‌రెడ్డి, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యో పాపం.. వలస కూలీ

### -వీధిన పడ్డ కుటుంబం

### -పొట్టకూటి కోసం వచ్చి ప్రాణం కోల్పోయాడు



**కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 15**

బతుకుదెరువు కోసం బార్య, కుమారుడితో ఎన్నో కిలోమీటర్లు దాటి వచ్చి ఏజెన్సీ ప్రాంతాలలో తలదాచుకుంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో ఆత్మీయసమ్మేళనం సందర్భంగా జరిగిన సిలిండర్ పేలుడు ఘటనలో తీవ్ర గాయాల పాలై హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ వలసకూలీ సందీప్ శుక్రవారం రాత్రి చనిపోయాడు. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా సిందేయ్ తాలుకా మింగరి గ్రామానికి చెందిన సందీప్ బతుకుదెరువు కోసం 15 సంత్సరాల క్రితం ఈ ప్రాంతానికి వచ్చాడు. పలుప్రాంతాలలో సుతారి పనులు చేసుకుంటూ మమతతో 7 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి 4ఏళ్ల కుమారుడు కృష్ణ ఉన్నాడు. బార్య వ్యవసాయ కూలి పనులు చేస్తుండగా సందీప్ సుతారి పనులు చేసేవాడు. 12న ఆత్మీయ సమ్మేళనం వద్ద ఇల్లు కాలుతుండా సహాయ కార్యక్రమాల్లో సందీప్ పాల్గొన్నాడు. ఆ క్రమంలో సిలిండర్ పేలి పోవడంతో సందీప్ రెండు కాళ్లు నుజ్జు నుజ్జు అయ్యాయి. ఘటన జరిగిన తరువాత మమత, కుమారుడు ఆత్మీయ సమ్మేళనం వద్ద బోరున విలపించారు. ఆమెకు తెలుగు సక్రమంగా రాకపోవడం, ఇతరులు చెప్పేది అర్ధం కాకపోవడంతో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో ఉండిపోయింది. మృతదేహాన్ని మహారాష్ట్రకు పంపారు.

## నాకు న్యాయం చేయండి-బాధితురాలి ఆవేదన



**కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 15**

పెద్దల సమక్షంలో వివాహం నిశ్చయమైన తరువాత అదనపు కట్నం కావాలని పెళ్లి కుమారుడు కోరడంతో దానికి ఒప్పుకున్నా వివాహానికి పెళ్లి కుమారుడు నిరాకరించడంతో న్యాయం చేయాలని కోరుతూ బాదితురాలు స్నేహ అహల్యతండా ఇంటిముందు న్యాయ పోరాటం చేస్తున్న వైనమిది. వివరాలు ఇలా ఉన్నాయి. కామేపల్లి మండలం బర్లగూడెంకు చెందిన భూక్యా స్నేహతో సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి పంచాయతీ అహల్యతండాకు చెందిన గుగులోతు కళ్యాణ్‌తో వివాహం నిశ్చయమైంది. 16 నెలల క్రితం ఇరువురు కుటుంబసబ్యులు పెద్దల సమక్షంలో కట్నకానుకలు మాట్లాడుకున్నారు. పెళ్లి కుమారుడు కళ్యాణ్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుండగా, స్నేహ బిఎస్‌సి బిఇడి చదువుతోంది. బాదితురాలు స్నేహ శనివారం విలేకరులతో మాట్లాడుతూ నిశ్చయ సమయంలో 16లక్షల 50 వేల రూపాయలు కట్నం ఇచ్చే విధంగా మాట్లాడుకున్నట్లు చెప్పారు. కొన్ని నెలల క్రితం అదనంగా రూ. 5లక్షలు ఇవ్వాలని పెళ్లికుమారుడు కళ్యాణ్ తరపువారు డిమాండ్ చేసినట్లు చెప్పారు. దానికి అంగీకరించినా వివాహం చేసుకోవడానికి కళ్యాణ్ నిరాకరించినట్లు పేర్కొన్నారు. అతనితో తనకు వివాహం జరగాలని కోరుతూ మార్చి 17న కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు చెప్పారు. కళ్యాణ్‌తో వివాహం జరిగేంతవరకు న్యాయపోరాటం చేస్తామని చెప్పారు.

### బాధితులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి



**కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 15**

చీమలపాడులో జరిగిన ఘటనలో బాదిత కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించటంతోపాటు వారి సంరక్షణ ప్రభుత్వం చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సబ్యులు పోతినేని సుదర్శనరావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు డిమాండ్‌చేసారు. శనివారం చీమలపాడుకు చెందిన అజ్మీర మంగు,స్టేషన్ చీమలపాడుకు చెందిన బానోతు రమేష్, గేటు రేలకాయలపలి ్లకి చెందిన దర్మసోతు లక్ష్మణ్ కుటుంబాలను సిపిఎం బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్‌ఎస్‌పార్టీ, ప్రభుత్వం బాద్యత వహించి సహాయం అందించాలన్నారు మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, క్షతగాత్రులకు 50లక్షలు చెల్లించాలని డిమాండ్‌చేసారు ఈ కార్యక్రమంలో భూక్యావీరభద్రం నాయక్, దుగ్గి కృష్ణ, కె నాగేశ్వరరావు, మండ కార్యదర్శి నరేంద్ర, వజ్జా రామారావు దారావత్ సైదులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్ధులకు ఫ్యాడ్‌లు పంపిణీ



**వైరా, ఏప్రిల్15,ప్రభాతవార్త:**

లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో శనివారం జికె.మూర్తి టైలర్, సుక్కమ్మ దంపతులు వారి సహకారంతో పిఎస్ స్కూల్ బిసి కాలనీలో చదువుతున్న 4,5 వ తరగతి విద్యార్ధులకు ఫ్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, అబ్బూరి రమేష్, గవర్నమెంట్ పిఎస్ స్కూల్ హెడ్మాస్టర్ జి.మోహన్‌రావు, ఎల్.స్వప్న, ఎండి.సలీమా బేగం, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలి



**వైరా, ఏప్రిల్15,ప్రభాతవార్త:**

మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వైరఆ మండలంలో పలు గ్రామాల్లో మొక్కజొన్న కల్లాలను తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ మార్చి నెల నుంచి రోజురోజుకి మొక్కజొన్న ధర తగ్గి రూ.500లు పైగా రైతులు నష్టపోతున్నారని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.1960లు రైతులకు రావడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ, మాజీ ఎంపిపి బొంతు సమత, రైతు సంఘం వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, తూము సుధాకర్, బాజోజు రమణ, కారుమంచి జయరాజు, సాయిన్ని బాబురావు, పుష్పారాజ్యం, చిత్తారు నాగరాజు, మజీద్, యనమద్ది రామకృష్ణ పాల్గొన్నారు.

## సిపిఐ ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయండి

**వైరా, ఏప్రిల్15,ప్రభాతవార్త:**

వైరాలో ఆదివారం సాయంత్రం 7గంటలకు వైరా రింగు రోడ్డు సెంటర్ నందు ప్రజా పోరు యాత్ర సభ ఉంటుందని, ఈ సభకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా రధసారధి పోటు ప్రసాద్, సిపిఐ కంట్రోల్ కమీషన్ మహమ్మద్ మౌలానా, సిపిఐ వైరా నియోజకవర్గ కన్వీనర్ యర్రా బాబు, పలువురు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా కౌన్సిల్ సభ్యలు అధిక సంఖ్యలో పాల్గొంటారని, కావున వైరా మండలంలోని పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైరా మండల సిపిఐ కార్యదర్శి యామాల గోపాలరావు తెలిపారు.

## కోలుకుంటున్న జర్నలిస్టు శ్రీనివాస్

**కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 15**



మండల పరిధిలోని చీమలపాడులో ఈనెల 12న బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో బాణా సంచా పేల్చగా జరిగిన ప్రమాదంలో 10మందికి గాయాలయ్యాయి. ఈ ఘటనలో నలుగురు చనిపోగా మరికొందరు హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు ఓ పత్రికలో విలేకరిగా పనిచేస్తున్న తేళ్ల శ్రీనివాస్ గాయపడ్డాడు. కిమ్స్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుని ఇంటికి వచ్చి చికిత్స పొందుతున్నాడు ఆ ఘటన నుండి ఇంకా తేరుకోలేకపోతున్నారని

## బ్యాక్ లాగ్ ఖాళీలు పూర్తికి పరీక్షలు

*కల్లూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*



ఆదివారం కల్లూరులోని గురుకుల కళాశాలలో 6,7,8,9 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లను పూర్తి చేసేందుకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు. ఈ పరీక్షలకు గాను 375 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరవుతున్నట్లు, ఉదయం గం. 11.00ల నుంచి మధ్యాహ్నం గం. 1.00 వరకు ఈ పరీక్షలు జరుగుతాయని, 23 మంది సిబ్బంది 15 రూంలలో ఈ పరీక్షలు జరుగుతాయని సిట్టింగ్ స్క్వాడ్, పోలీస్, ఆరోగ్య కార్యకర్త, మంచినీటి సదుపాయం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రమునకు హాజరై ప్రశాంతమైన వాతావరణంలో పరీక్ష రాసుకోవాలని ఆమె కోరారు. కల్లూరు పరీక్షా కేంద్రంలో ఆరో తరగతి పరీక్ష జరుగుతుందని వివరించారు.

## బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి



*కామేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ప్రభుత్వం సత్వరమే చేపట్టాలని టీఎస్ టీటీఎఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ వీరునాయక్ డిమాండ్ చేశారు.కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్డులో శనివారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భాష పండితులు, ఫిజికల్ డైరెక్టర్ పోస్టుల అప్ గ్రేడేషన్ ఉత్తర్వులు అమలు చేయాలని, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని, వేసవి సెలవుల్లో 10వ తరగతి పరీక్ష విధులు అదే విధంగా మధ్యాహ్న భోజన కార్యక్రమంలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంబంధిత సెలవులు మంజూరు చేయాలని, ఏజన్సీ ప్రాంత ఉపాధ్యాయులకు జీవో ఎంఎస్ నెంబర్ 3 ద్వారా ప్రమోషన్స్ కల్పించాలని కోరారు.ఆ ప్రాంతంలో నిరుద్యోగులకు 100శాతం నియామకాలు స్దానిక గిరిజనులతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మంగ్యా నాయక్, ప్రధాన కార్యదర్శి పాపాలాల్, రాష్ట్ర కార్యదర్శి రాందాస్, లింగా శ్రీనివాస్, హరి, సంఘ జిల్లా నాయకులు రమేష్, సుబ్బారావు, రమేష్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## షోకాజ్ నోటీసులను వెనుకకు తీసుకోవాలి

*కామేపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:*

పదవ తరగతి స్పాట్ విధులకు హాజరు కాని తెలుగు,హిందీ,ఇంగ్లీషు సబ్జెక్టుల ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులనుజారీ చేయడాన్ని మండల పిఆర్టియు అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి పి.రాములు శనివారం తీవ్రంగా ఖండించారు. ఏకపక్షంగా జారీ చేసిన షోకాజ్ నోటీసులను తక్షణమే వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు అనారోగ్యం,ఇతర కారణాల వలన స్పాట్‌కు హాజరు కాలేమని మినహాయింపు కోరుతూ ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోగా కనీసం పరిశీలించలేదని,స్పాట్ విధులను కేటాయించడంలో డిఇవో కార్యాలయం సిబ్బంది అనేక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు.స్కూల్ అసిస్టెంట్ తెలుగువారికి కేటాయించకుండా గ్రేడ్ 2 పండిట్లకు కేటాయించారని,ఉమ్మడి జిల్లా పరిధిలో స్పాట్ క్యాంపు నడుస్తుండగా ఒక జిల్లాకే స్పాట్ ఉత్తర్వులను ఇచ్చారనికొన్ని పాఠశాలలో ఒకరిద్దరు మినహా మిగిలిన అందరికి స్పాట్ ఉత్తర్వులు ఇచ్చారని,అటువంటిప్పుడు హోంఎగ్జామ్స్ ఎవరు నిర్వహించాలని ప్రశ్నించారు.ఇలాషోకాజ్ నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేయడం తగదని అన్నారు.

## సియస్సీ పేపాల్ డిజిటల్ విలేజ్ సెంటర్ ప్రారంభం



*మోతె, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:*

సీయస్సీ ఈ గవర్నెన్స్ ఆధ్వర్యంలో మండలంలోని కూడలి గ్రామంలో డిజిటల్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నెన్స్ సూర్యాపేట జిల్లా అసిస్టెంట్ మేనేజర్ శ్రీ చరణ్ మాట్లాడుతూ డిజిటల్ ఇండియా లో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా అగ్రికల్చర్, బ్యాంకింగ్, ఎడ్యుకేషన్, స్కిల్, ఫైనాన్షియల్, ఆధార్, ఎలక్షన్, లేబర్, పెన్షన్, వైఫై చౌపల్ మొదలగు ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సర్వీస్‌లు అందించబడునని కావున గ్రామ ప్రఝులు ఈ యొక్క డిజిటల్ విలేజ్ పథకంను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ వెంకటచారి, ఎంపీఓ హరిసింగ్‌నాయక్, గ్రామ సర్పంచ్ పోనుగోటి నరసింహారావు, అప్ల తండా సర్పంచ్ ఖన్య, సీఎస్‌సీ సెంటర్ నిర్వాహకులు హరిప్రసాద్, పంచాయితీ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*మోతె, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:*

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు శీలం సైదులుయాదవ్, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి అన్నారు. శనివారం సిరికొండ పీఏసీయస్‌సీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చిన ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మద్ది మధుసుదన్‌రెడ్డి, ఎంపీటీసీలు పోరం అధ్యక్షులు కాంపాటి వెంకన్న, సీఈఓ అనంతరెడ్డి, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

## పండుగలు మతసామరస్యానికి ప్రతీకలు



*చిట్యాల రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త*

పండుగలు మతసామరస్యానికి ప్రతీకన టిడిపి మాజీ మండల అధ ్యక్షుడు మహ్మద్ జహంగీర్, మాజీ వార్డు సభ్యురాలు మహ్మద్ ఫాతిమా బేగం అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన జహంగీర్ కుటుంబ సభ్యులు హైద్రాబాద్‌లోని తన నివాసంలో శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వతమ సారాంశం ఒక్కటేనని మనుషులంతా సోదరభావంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ జాహేద్, షాహేద్, ఆసిఫ్, షాహీన్, సత్యనారాయణగౌడ్, శివలింగం, అఫ్జల్, రియాజ్, యాకూబ్, యాదయ్య తదితరులు




## తల్లాడలో ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు



*తల్లాడ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో అయ్యప్ప స్వామి పుట్టిన రోజు కార్యక్రమం శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. తల్లాడలోని శ్రీ కృష్ణ మందిరం వద్ద గురుస్వాములు పెరిక నాగేశ్వరరావు, సరికొండ శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.



అయ్యప్ప జన్మదినాన్ని పురస్కరించుకుని గణపతి పూజతో పాటు నవ రసాలతో అభిషేకాలు నిర్వహించి, కర్పూర హారతి అందజేశారు. ఈ సందర్భంగా రాత్రి గం.12.00ల వరకు కార్యక్రమాలను ఆలయ అర్చకులు నుదురుపాటి ప్రసాదశర్మ, మణికంఠ శర్మ ఆధ్వర్యంలో విగ్రహాలను ఊరేగింపు చేశారు. అయ్యప్ప భజన బృందం, అయ్యప్ప భక్తులు ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ళ చిన్నస్వామి, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, పొన్నం శ్రీకాంత్, బొడ్డు శ్రీను, బొడ్డు మల్లయ్య, దగ్గుల శ్రీనివాసరెడ్డి, మొక్క బసవయ్య, కొమ్మినేని రామయ్య, జితేందర్‌రెడ్డి, ఉయ్యావరపు బాలకృష్ణ, చల్లా నాగరాజు, కొమ్మినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డీలర్ పోస్ట్ పరీక్షలకు సర్వం సిద్ధం

*కల్లూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*



కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆదివారం జరిగే రేషన్ డీలర్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ తెలిపారు. కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాలలో రేషన్ షాప్ డీలర్ పోస్టుల నిర్వహణకు కాను హాజరవుతున్నట్లు 19 పోస్టులకు 120 మంది హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కల్లూరు నందు ఆదివారం ఉదయం గం. 11.30ల నుంచి గం. 12.30 వరకు ఈ పరీక్ష జరుగుతుందని, నాలుగు గదులలో గదికి 30 మంది చొప్పున ఒక సిట్టింగ్ స్క్వాడ్, ఒక పోలీస్ ఉంటారని ఆయన తెలిపారు. వీడియో నిఘా మధ్య పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆర్డీఓ తెలిపారు. 40 మల్టిపుల్ చాయిస్, 40 ఖాళీలు, 80 మార్కులకు పేపర్ ఉంటుందని, 20 మార్కులకు ఎ ఇంటర్వ్యూలో ఉంటాయని ఆయన తెలిపారు. పకట్భంధీగా పరీక్ష నిర్వహిస్తున్నట్లు వివరించారు. పరీక్షా కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయటం జరిగిందని పేర్కొన్నారు. అభ్యర్థులందరూ సకాలంలో పరీక్ష కేంద్రమునకు వచ్చి పరీక్షలు వ్రాసుకోవచ్చని తెలిపారు.

### సమాజ సేవలో ఆర్యవైశ్యులుముందు వరుసలో ఉంటారు

*చిట్యాల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త*

సమాజ సేవ చేయడంలో ఆర్యవైశ్యులు ముందు వరుసలో ఉంటారని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ శాఖలు, వాసవి క్లబ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. మండుతున్న ఎండలకు ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు.

# నేటి నుంచి మండలంలో సిపిఐ ఇంటింటా ప్రచారం

### హాజరుకానున్న సిపిఐ జాతీయ నాయకులు

*డిండి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని,నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధికై పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా డిండి లిఫ్టును పూర్తిచేసి దేవరకొండ నియోజకవర్గానికి సాగునీరు అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) ఆధ్వర్యంలో నేడు డిండి మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు ఇంటింటికి సీపీఐ ప్రచార యాత్ర కార్యక్రమాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి హాజరై ప్రారంభించనున్నారని సీపీఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి తెలిపారు.ఈ మేరకు శనివారం ఆయన డిండిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి అయిన ఏప్రిల్ 14వ తేదీ నుంచి మే 14వ తేదీ వరకు బిజెపి కో హటావో-దేశ్‌కో బచావో పేరుతో సిపిఐ జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు దేవరకొండ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఇంటింటికి సిపిఐ నినాదంతో ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని మండల నాయకులు, శాఖ కార్యదర్శిలు,పార్టీ ప్రజాసంఘాల నాయకులు అధికసంఖ్యలో హాజరై ఇంటింటికి సిపిఐ ప్రచార యాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# పాలేరు అసెంబ్లీ స్థానంలో సిపిఎం పోటీ చేస్తుంది

## -సిపిఎం పాలేరు ఇంచార్జ్ బండి రమేష్

*నేలకొండపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:* రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పాలేరు నియోజకవర్గం నుంచి సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని సిపిఎం పార్టీ పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు అమరజీవులు గుడవర్తి రామయ్య, పాపినేని నారాయణల స్మారక మీటింగ్ హాల్ నందు అనాసాగరం సిపిఎం జోన్ కమిటీ ముఖ్య



కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం పార్టీల పొత్తులలో భాగంగా పాలేరు అసెంబ్లీ స్థానం తమకు మొదటి ప్రాధాన్యత కల్గిన స్థానమని లేనిపక్షంలో కార్యకర్తలు త్యాగాలకు సిద్ధపడాలని ఆయన చెప్పారు. ఎవ్వరికి పాలేరు సీటు కేటాయించిన పొత్తు ధర్మం తప్పక పాటించాలని కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేసారు. దేశంలో మతోన్మాద బిజేపిని ఇంటికి సాగనంపడం కోసం రాబోయే ఎన్నికలలో సిపిఎం, సిపిఐ, బిఆర్ఎస్ పార్టీలతో కల్సి పొత్తుల అవగాహనఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల నాయకులు సిరికొండ ఉమామహేశ్వరి, పగిడికత్తుల నాగేశ్వరరావు, మారుతి కొండలరావు, భూక్య కృష్ణ, పాపినేని బాబు, రాయల రవి, కూరపాటి ప్రసాదు, మండడి కోదండరామారావు, దండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన పొంగులేటి

## -ప్రజాప్రతినిధులు చాలా మంది టచ్‌లోనే ఉన్నారు-ప్రజా ప్రతినిధిగా గెలుస్తా... రామరాజ్యం అందిస్తా...

*ముదిగొండ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :* మండలంలోని చాలా మంది ప్రజాప్రతినిధులు క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవానికి రావాలని ఉందని... కానీ కొన్ని శక్తులు వల్ల రాలేకపోతున్నామని చెప్పారని



మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానిక ముదిగొండలో తన క్యాంప్ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొని స్థానిఎక కార్యకర్తలతో కలిసి క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ తమ 8సంవత్సరాల పాలనలో చేసింది ఏమీ లేదని.. మాటలతోటే ప్రజలను మోసం చేస్తున్నాడని....



ముచ్చటగా 3వ సారి మాయమాటలతో గెలవాలని చూస్తున్నాడని ఆయన అన్నారు. ప్రజల ఆశీస్సులతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాలలో బీఆర్ఎస్ తరుపున పోటీ చేసే ఒక్క అభ్యర్థులు కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వనని అన్నారు. నిరుద్యోగులను, వితంతువులను, ఇల్లు లేని వారిని కేసీఆర్ ఎంత మోసం చేశాడో.. తెలంగాణ ప్రజలందరూ ఒక్కసారి ఆలోచన చేయాలని ఆయన అన్నారు. మాయమాటలు చెప్పి కాలం ఎల్లప్పుచ్చుకునే సీఎంకు కాలం చెల్లిందని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మనమందరం పగలు అంతా ఎటు తిరిగి వచ్చిన రాత్రి అయ్యేసరికి ఏలాగా ఒక గూటికి పోతాము. అలానే 2 8 సంవత్సరాలు మన కార్యకర్తలు, అభిమానులు, వివిధ పార్టీలలో ఉన్న జనవరి 1 నుండి అందరం ఒక గూటికే చేరాలని శ్రీనివాస్‌రెడ్డి కార్యకర్తలను, అభిమానులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దేవరపల్లి అనంతరెడ్డి,



లక్ష్మీపురం సర్పంచ్ కన్నయ్య, గంధసిరి ఉప సర్పంచ్ రాఘవరెడ్డి, మరికంటి కృష్ణ, రఫీ, వీరబాబు, సైదులు గౌడ్, పొంగులేటి అభిమానులు/,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా అయ్యప్పస్వామి విషుపండుగ

*కట్టంగూర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త* మండలకేంద్రంలోని శ్రీసాయిమణికంఠ ఆలయంలో శనివారం ఉగాది విశు కని పండుగను కన్నుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా హోమం, ప్రత్యేక పూజ వంటి పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఉగాది విషు కని పండగ సందర్భంగా మండలకేంద్రంలోని అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో 600 మజ్జిగ పొట్లాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య విచ్చేసి మాట్లాడుతూ ఈ విశు కని పండుగను కేరళలో అత్యంత వైభవంగా



నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని స్మరించుకుంటూ హరిహరపుత్ర అయ్యప్ప సేవాసంస్థ వారి సౌజన్యంతో, కట్టంగూరు శ్రీసాయి మణికంఠ దేవాలయంలో, రహదారి వెంట వచ్చి వెళ్తున్న బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బంగారు శిఖరం మాసపత్రిక సంపాదకులు పూల గురుస్వామి, హరిహరపుత్ర అయ్యప్ప సేవా సంస్థ అధ్యక్షులు బజ్జూరి యాదయ్య, అఖిలభారత అయ్యప్పదీక్ష ప్రచార సమితి పెండోట సోమయ్య, గండమల్ల అంతయ్య, పిల్లలమర్రి ఉపేందర్, బొడ్డుపల్లి రమేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

*కట్టంగూర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త* కాంగ్రెస్‌పార్టీ ద్వారానే ప్రజలకు అన్నివిధాలుగా మేలు చేకూరుతుందని టిపిసిసి డెలిగేట్, మాజీ జడ్పీటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు సుంకరబోయిన నర్సింహా పేర్కొన్నారు. శనివారం మండలంలోని భాస్కర్లబావి గ్రామపంచాయితీకి చెందిన 3వ వార్డు సభ్యులు బీపంకి శంకర్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన అనుచరులతో కలిసి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి కాంగ్రెస్‌పార్టీ కండువాను సుంకరబోయిన నర్సింహ కప్పి మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తెలంగాణలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను అన్నివిధాలుగా మోసం చేసిందని, ఈఎన్నికల్లో బిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ చెవుగోని సాయిలుగౌడ్, మండల



కా ంగ్రెస్ నాయకులు ముక్కాముల శేఖర్, బొజ్జ శ్రీను, గాదెపాక మధు, కత్తుల హరికృష్ణ, కత్తుల కాషయ్య, కత్తుల రాజశేఖర్, కత్తుల బిక్షం, బొజ్జ నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# మహిళలకు పసుపు, కుంకుమ, పండ్లు పంపిణీ



*నేలకొండపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:* వాసవి క్లబ్ అంతర్జాతీయ మహిళా అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి దంపతుల పెళ్ళిరోజును పురస్కరించుకుని వాసవి క్లబ్ వనిత భక్తరామదాసు అధ్యక్షురాలు దోసపాటి ఉషారాణి, వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షుడు కొత్త సోమశేఖర్, నేలకొండపల్లి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు పసుమర్తి గురునాధం ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ప్రతినిధులు శనివారం నేలకొండపల్లి నందు పదిహేను మంది పేద మహిళలకు పసుపు,కుంకుమ,పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరక్టర్ రేగూరి హనుమంతరావు, మాజీ జిల్లా గవర్నర్ గెల్లా జగన్‌మోహన్‌రావు, క్లబ్ ప్రతినిధి గెల్లా వెంకటరమణగుప్తా, రీజియన్ చైర్మన్ దోసపాటి చంద్రశేఖర్, జోన్ చైర్మన్లు కొత్త కరుణ, షరాబు పవన్‌కుమార్, గెల్లా కృష్ణారావు, రీజియన్ సెక్రటరీ కొత్త రాణి, క్లబ్ సెక్రటరీలు దేవరశెట్టి కృష్ణసిద్ధార్థ, చారుగుళ్ళ స్వాతి పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల ద్వారా 12 రకాల సరుకులు ఇవ్వాలి



*నేలకొండపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:* ప్రభుత్వ రేషన్ దుకాణాల ద్వార 12 రకాల నిత్యావసర సరుకులను ప్రజలకు ఇవ్వాలని పివోడబ్ల్యూ, పివైఎల్ నాయకులు డిమాండ్ చేసారు. శనివారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ దార ప్రసాదుకు వారు వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా పివైఎల్ నాయకుడు కనకపూడి రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ రేషన్ దుకాణాల ద్వార పేదలకు సన్నబియ్యం ఇవ్వాలని, ధరఖాస్తు చేసుకున్న వారికి రేషన్‌కార్డులు మంజూర్ చేయాలని, గ్యాస్ సిలెండర్లను సగం సబ్సిడీతో ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార క్రమంలో సిపిఐఎంల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య, పివోడబ్ల్యూ మండల నాయకులు ఎస్‌డి షకీల, ఇఫ్టూ పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, నాయకులు చిర్ర బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



*తిరుమలాయపాలెం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :* పిండిప్రోలు గ్రామ పంచాయితీ శివారు పాపాయిగూడెం గ్రామంలో ఉమ్మడి ఎమ్మెల్సీ నిధుల నుండి సుమారు రూ. 5లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ నామా ప్రసాద్, ఎంపీటీసీ పులంగుజ్జు వెంకటేశ్వర్లు లు పనులను ప్రారంభించారు. ఎంపీటీసీ పులగుజ్జు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రభుత్వం గ్రామాల్లో అంతర్గత రోడ్లకు ఎమ్మెల్సీ నిధులు కేటాయించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నామా ప్రసాదు, పిండిప్రోలు ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ తిరుమలయపాలెం వైస్ చైర్మన్ చామకూరి రాజు, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్, కార్యదర్శి రేపాకుల రవి, వార్డు మెంబర్ చామకూరి కిరణ్, బీఆర్ఎస్ నాయకులు తాతా రవీందర్, జాల కిరణ్, మోహన్‌రావు, ఏలూరి శ్రీనివాసరావు, గంటల షణ్ముఖచారి, మహేష్, కిరణ్ పాల్గొన్నారు.